నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
బుధవారం 9 ఏప్రిల్ 2025 పేజీలు 8

## బాగోగులు స్వయంగా నేనే పర్యవేక్షిస్తా



3 లో...

**తక్షణమే సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలి**

**కొట్టినా.. తిట్టినా సహించేది లేదు**

**శిశుగృహ, బాలసదన్‌లను పరిశీలించిన కలెక్టర్ జె.వెంకటమురళి**

# పి4తోనే పేదరిక నిర్మూలన సాధ్యం

- ఏపిలో పేదరిక నిర్మూలనకు సీఎం చంద్రబాబు అహర్నిశలు కృషి
- దేశంలోనే పెద్ద మొత్తంలో సామాజిక భద్రత ఫించన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం మనదే
- రాష్ట్ర అభివృద్ధికి సహకరిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు
- డెహ్రాడూన్‌లో చింతన్ శివిర్ సమావేశంలో మంత్రి డాక్టర్ స్వామి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : పి-4తోనే పేదరిక నిర్మూలన సాధ్యమని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన విజన్‌తో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పేదరికాన్ని నిర్మూలించేందుకు కృషి చేస్తున్నట్టు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి తెలిపారు. కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత శాఖ మంత్రి వీరేంద్ర కుమార్ అధ్యక్షతన అన్ని రాష్ట్రాల సాంఘిక సంక్షేమ శాఖ మంత్రులతో ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని డెహ్రాడూన్‌లో రెండు రోజుల పాటు చింతన్ శివిర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి రెండవ రోజు సమావేశంలో రాష్ట్రంలో అమలు చేస్తున్న పి-4పై ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ ప్రజెంటేషన్‌ని ఇతర రాష్ట్రాల మంత్రులు, అధికారులు





ఆసక్తిగా తిలకించారు. ప్రజెంటేషన్ అనంతరం మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు తన విజన్‌తో ఏపిలో పేదరిక నిర్మూలనకు కృషి చేస్తున్నారు. విజన్ 2047లో భాగంగా ఉగాది నాడు పి-4 పథకం ప్రారంభించి పేదలను ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టారు. సమాజంలో 10 శాతం ఉన్న ధనవంతులు 20 ఉన్న పేదల

మిగతా 3లో



## యువ పారిశ్రామికవేత్తల అడ్డా టిహబ్

**టి హబ్‌ను సందర్శించిన ఎమ్మెల్యే ఏలూరి**

**స్టార్టప్ కార్యకలాపాలపై చర్చలు**

సూర్యప్రతినిధి, ఒంగోలు

దేశంలోనే అతిపెద్ద స్టార్టప్ ఇంక్యుబేటర్ టి హబ్, యువ పారిశ్రామికవేత్తల అడ్డాగా ఉందని ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. మంగళవారం హైదరాబాదులోని అత్యున్నత ప్రమాణాలు, అధునాతన సౌకర్యాలతో ఉన్న టి హబ్‌ను ఆయన సందర్శించారు. దేశంలోనే అతిపెద్ద స్టార్టప్‌లను ప్రోత్సహించేందుకు టి హబ్ వేదికగా నిలిచిందన్నారు. యువ పారిశ్రామిక రాముతో కలిసి ఎమ్మెల్యే ఏలూరి సందర్శించారు. ఈ సందర్భంగా స్టార్టప్ కార్యకలాపాలపై యువ పారిశ్రామికవేత్తలు, ఉద్యోగులతో చర్చించారు. టెక్నాలజీ స్టార్టప్ ఇంక్యుబేటర్‌గా ఉన్న టి హబ్ సరికొత్త టెక్నాలజీలను స్టార్టప్‌లకు ఉపయోగపడుతుందన్నారు. నూతన స్టార్టప్‌లకు టి హబ్ ఒక వేదికగా నిలుస్తుందని తెలియజేశారు.



## కనిగిరిలో నవోదయ స్కూల్‌ను ఏర్పాటు చేయాలి

**ఒంగోలులో ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయంలో మౌలిక వసతుల ఏర్పాటుకు నిధులు కేటాయించాలి**

**రాష్ట్ర విద్యాశాఖా మంత్రి నారా లోకేష్‌ను కోరిన ఎంపి మాగుంట**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : మంగళవారం ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసంలో విద్యా శాఖా మంత్రి నారా లోకేష్‌ని ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు విషయాలు మాట్లాడారు. పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని కనిగిరిలో నవోదయ స్కూలును ఏర్పాటు చేయవల్సిందిగా కోరారు. కనిగిరి ప్రాంతం బాగా వెనుకబడిన ప్రాంతమని, అధిక శాతం ప్రజలు వ్యవసాయం, వ్యయసాయ కూలీ పనులపై అదారపడినందున కార్పోరేట్ స్కూళ్ళలో చదివించలేక ఇబ్బంది పడుచున్నారని, ఈ నేపథ్యంలో కనిగిరిలో నవోదయ స్కూలును ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. అదే విధంగా ఒంగోలులోని ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయంలో మౌలిక వసతులులేక విద్యార్థులు, ఉపాధ్యాయులు చాలా ఇబ్బందిపడుచున్నారని, అన్ని వసతుల ఏర్పాటుకు నిధులు మంజూరు చేయవల్సిందిగా విజ్ఞప్తి చేశారు. మాగుంట సూచించిన పలు అంశాలపై మంత్రి నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. త్వరలోనే కేంద్రంతో సంప్రదించి కనిగిరిలో నవోదయ స్కూలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటానని, ఒంగోలులోని ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయానికి కూడా నిధులు మంజూరు చేస్తానని తెలియజేశారు.

## రీసర్వే పటిష్టంగా అమలు జరిగేలా దృష్టి పెట్టాలి

**కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్‌లో సిసిఎల్‌ఏ ప్రత్యేక ముఖ్యకార్యదర్శి జయలక్ష్మి ఆదేశాలు**

ఒంగోలు, మేజర్‌న్యూస్: రీసర్వే సమస్యలు, సిటిజన్స్ సర్వీసెస్, పిజిఆర్ఎస్ పరిష్కారంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని సిసిఎల్ఏ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జయలక్ష్మి పేర్కొన్నారు. విజయవాడ సీసీఎల్ఏ కార్యాలయం నుంచి మంగళవారం రెవెన్యూ సదస్సుల పిజిఆర్ఎస్, రీసర్వే, ఐవిఆర్ఎస్ ఫీడ్ బ్యాక్, వాటర్ ట్యాక్స్ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సిసిఎల్ఏ ప్రత్యేక ముఖ్యకార్యదర్శి జయలక్ష్మి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సిసిఎల్ఏ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జయలక్ష్మి మాట్లాడుతూ జిల్లాల్లో రీసర్వే ప్రక్రియ పటిష్టంగా అమలు జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు.



పిజిఆర్ఎస్ దరఖాస్తులు బియాండ్ ఎస్ఎల్ఏలోపు వెళ్లకుండా గడువులోపు నాణ్యతగా పరిష్కరించాలని ఆదేశించారు. మూడో కలెక్టర్ల సమావేశంలో రెవెన్యూ సమస్యలు బాగా పరిష్కారం అవ్వాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశించారని, అందుకు అనుగుణంగా అధికారులు పని చేయాలన్నారు. రీసర్వే సమస్యలు, సిటిజన్స్ సర్వీసెస్, పిజిఆర్ఎస్ పరిష్కారంపై దృష్టి పెట్టడం అత్యంత ముఖ్యమైనదని, ఆయా దరఖాస్తులను, సమస్యలను పెండింగ్ లేకుండా సకాలంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు. గ్రామస్థాయిలో వాటర్ ట్యాక్స్ వసూలుపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు ఒంగోలు కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలక్రిష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి చినఓబులేసు, జిల్లా సర్వే ల్యాండ్ రికార్డ్స్ అధికారి గౌసేభాషా, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. వెంకటేశ్వరరావు, కలెక్టరేట్ పరిపాలనాధికారి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## మన వార్డు మన ఎమ్మెల్యే కార్యక్రమంలో వేగేశన



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు మన వార్డు మన ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా బాపట్ల పట్టణంలోని 2వ వార్డులో పర్యటించి, ప్రజల దైనందిన సమస్యలను నేరుగా పరిశీలించారు. ప్రత్యక్షంగా ప్రజల సమస్యలను విని,తక్షణమే చర్యలు తీసుకునే చొరవ అధికారులతో సమన్వయం చేసి సమస్యల పరిష్కారానికి స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ మున్సిపల్ కమిషనర్ రఘునాథ రెడ్డి,మునిసిపల్ ఇంజనీర్ కృష్ణారెడ్డి,పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, సందు సాంబశివరావు,అంకాల శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు, తెలుగుదేశం, జనసేన,బిజెపి,నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## నేడు వేమూరులో పబ్లిక్ గ్రీవెన్స్‌సెల్



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: నియోజకవర్గ కేంద్రమైన వేమూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పబ్లిక్ గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని,నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం ఉదయం గం 10 లకు పబ్లిక్ గ్రీవెన్స్ సెల్ ప్రారంభమవుతుందని కార్యాలయ ప్రతినిధి మంగళవారం తెలిపారు.ఈ కార్యక్రమంలో వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు గారు పాల్గొంటారని అయన పేర్కొన్నారు.కావున వేమూరు నియోజకవర్గంలోని ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని మీ సమస్యలను,అర్జీల రూపంలో శాసనసభ్యులు వారికి తెలియజేసి పరిష్కరించుకోగలరని వారు కోరారు.

## 5 శాతం పన్నులో రాయితీ పొందండి: కమిషనర్

బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: బాపట్ల పురపాలక సంఘం 2025-2026 ఆర్థిక సంవత్సరమునకు గాను చెల్లించవలసిన ఇంటి పన్నులు, ఖాళీ స్థలము పన్నులు ఏక మొత్తంగా చెల్లించినట్లయితే పురపరిపాలికలశాఖ వారిచే జారీచేయబడిన జి.ఓ.ఆర్.టి.నెం. 267, తేది. ఈనెల 4 తేది నుండి ప్రభుత్వము వారు అసలు పన్నులో 5శాతం రిబేట్ కల్పించారు కావున డిమాండు నోటీసుల గురించి ఎదురు చూడకుండా మీ యొక్క ఆస్థి పన్నులను ఈనెల 30లోపు పురపాలక సంఘంలో ఏర్పాటు చేయబడిన ప్రత్యేక కౌంటర్‌లో, వార్డు సచివాలయము లో, ఆన్లైన్ లో మీ యొక్క పన్నులను చెల్లించి తగు రశీదు పొందవలెను. ప్రభత్వం వారు కల్పించు 5శాతం రిబేట్ అవకాశమును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## గోశాలకు ఏడు బస్తాల తవుడు వితరణ



అద్దంకి, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ ఆధ్వర్యంలో, అమృతా హార కాంటీన్ యజమాని మంగారావు,రోటరీ మిత్రుల సౌజన్యం తో, విశ్వభారతి రోడ్డు లోని హరి హర గోశాలకు 7 తవుడు బస్తాలు వితరణ కార్యక్రమం మంగళవారం జరిగింది. కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, సెక్రటరీ చుండూరి మురళీ సుధాకరరావు, ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, సందిరెడ్డి శ్రీనివాసరావు, మంగారావు, కురిచేటి చిన్ని, గోశాల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. రోటరీ మిత్రలు, ఇతరుల సహకారంతో ప్రతి నెలా, గోశాలకు ఎదో ఒక రూపేణా రోటరీ ద్వారా సహాయం చేస్తున్నామని మురళీ సుధాకరరావు పేర్కొన్నారు. సహాయం చేసిన దాతలకు అధ్యక్షులు వీరయ్య, ట్రెజరర్ శ్రీనివాసరావు అభినందనలు తెలిపారు.

## నేడు సామాజిక తనిఖీ ప్రజావేదిక

టంగుటూరు, మేజర్‌న్యూస్: ఈ నెల 9న స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు మధ్యాహ్నం రెండు గంటలకు సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించినట్లు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి దేవసేన కుమారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా వేదికలో మండలంలోని నాయకులు, ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, కార్యదర్శిలు, ఉపాధి హామీ సిబ్బంది, వెలుగు సిబ్బంది పాల్గొంటారని ఎంపీడీవో దేవసేన కుమార్ తెలిపారు.

## ప్రభుత్వ లక్ష్యాలను చిత్తశుద్ధితో పనిచేయాలి: కలెక్టర్

బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రగతిలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడానికి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లో అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 2025-2026 ఆర్థిక సంవత్సరంలో 10వేల కుటుంబాలకు పాడి పశువులను అందజేయాలని లక్ష్యంగా నిర్దేశించారని జిల్లా కలెక్టర్ తెలిపారు. అందుకు లబ్ధిదారుల ఎంపిక చేయాలని పశు వైద్య శాఖ అధికారిని ఆదేశించారు. ఒక్కో కుటుంబానికి రెండు పశువుల చొప్పున ఇవ్వాలన్నారు. లబ్ధిదారులకు శ్రీనిధి ఉన్నతి, బ్యాంకు లింకేజ్ ద్వారా రుణాలు మంజూరు చేయుటకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.



ఇందుకోసం జిల్లాలో ఒక్కొక్క పంచాయతీలో 50 ఎకరాల చొప్పున స్థల సేకరణకు చర్యలు తీసుకోవాలని డి ఆర్ డి ఎ పి డి ను ఆదేశించారు. ఆ స్థలంలో బోర్లు వేయించి వాటి ద్వారా గడ్డిని పెంచాలన్నారు. ఆ స్థలాలను స్వయం సహాయక సంఘాలకు అందజేయాలన్నారు. జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి వేణుగోపాల్, డి ఆర్ డి ఎ పి డి కె.శ్రీనివాసరావు, బాపట్ల, మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోషక ద్రవణాలతో మొక్కల పెంపకంపై శిక్షణ

బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం స్టువర్టుపురం ఆర్ బి కే ప్రాంగణంలో డాక్టర్ ఎన్టీఆర్ వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల, ప్రొటెక్ట్ సంస్థ సంయుక్తంగా అఖిల భారత వ్యవసాయ పరిశోధన గిరిజన ఒక ప్రణాళిక సౌజన్యంతో హైడ్రోపోనిక్స్ సాంకేతిక సాగు, నర్సరీ మేనేజ్మెంట్ పై క్షేత్ర ప్రదర్శన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న బాపట్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు సి హెచ్ హరి బాబూ మాట్లాడుతూ స్టువర్టుపురం గ్రామంలో అగ్రికల్చరల్ ఇంజినీరింగ్ కళాశాల వారు హైడ్రోఫోనిక్స్ సాంకేతిక సాగు పై ప్రదర్శన కల్పించడం గొప్ప విషయం అన్నారు. వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ డిడి స్మిత్



మాట్లాడుతూ నీటి కొరత, భూమి తగ్గుదల వంటి సమస్యల మధ్య రైతులు ఆధునిక సాగు విధానాలవైపు దృష్టి సారిస్తున్నా నేపధ్యంలో కళాశాల వారి ఆధ్వర్యంలో నిర్వహించబడిందన్నారు.ఈ కార్యకమంలో డా. ఎన్. అశోక్ కుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్ వెంకటేశ్వర రెడ్డి, ఎంపీపీ హరిబాబు, దేవరకొండ రాము, గ్రామ పెద్దలు, రైతులు, గృహిణులు తదితరులు పాల్గొన్నారు.

## డేటా రీ ఇమాజినెడ్ పవర్ బిఐ ప్రారంభం

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో ఏప్రిల్ 8 నుండి రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న డేటా రీ ఇమాజినెడ్ పవర్ బిఐ, జెన్ ఏఐ ఫర్ రియల్ - వరల్డ్ అనలిటిక్స్ కార్యశాల కళాశాల యాజమాన్యం ముఖ్య అతిథులుగా విచ్చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యశాల సైబర్ సెక్యూరిటీ, డేటా సైన్స్, ఏఐఎంల్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. దండే. యజ్ఞ నారాయణ ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ గ హాజరై ఈ కార్యశాల ద్వారా విద్యార్థులు డేటా విశ్లేషణను విజువలైజ్ చేయడమే కాకుండా, జనరేటివ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సహాయంతో ఇంటెలిజెంట్ డెసిషన్స్ తీసుకోవడాన్ని కూడా నేర్చుకుంటారు అని వివరించారు. ప్రెసిడెంట్ ముప్పలనేని శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ తరహా కార్యశాలలు విద్యార్థుల్లో ఆచరణాత్మక నైపుణ్యాలను



పెంపొందించి, పరిశ్రమలకు సిద్ధంగా తయారు చేస్తాయి అని వివరించారు. ప్రిన్సిపాల్ ఎన్. రమాదేవి ఈ శిక్షణ విద్యార్థుల భవిష్యత్ ప్రాజెక్టులు, ఇంటర్న్‌షిప్‌లు, కెరీర్ ప్లానింగ్ కోసం మౌలికంగా ఉపయోగపడుతుంది అని తెలియచేసారు. ఈ రెండు రోజుల శిక్షణలో డేటా సైన్స్ విభాగ ఆరవ సెమిస్టర్ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. వారి భవిష్యత్ ప్రయాణానికి ఇది ఒక బలమైన ఆరంభం అవుతుందన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం పల్లెకోన గ్రామ దక్షిణ హరిజనవాడ కు చెందిన కోక్కిలిగడ్డ ప్రకాశరావు(55)మంగళవారం మృతి చెందారు.ప్రకాశరావు మృతి చెందిన విషయాన్ని గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు తెలియపరచగా, తెలుగుదేశం పారీ, వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనంద బాబు గారి ఆదేశాల మేరకు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి రూ 5000 లు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో రాష్ట బీసిసెల్ అధికారప్రతినిధి,గ్రామ మాజీ సర్పంచ్ రాయన ప్రసాద్, భట్టిప్రోలు మండల ప్రజా పరిషత్ మాజీ



అధ్యక్షులు వేజళ్ళ సతీష్.సూరేపల్లి సోసైటీ డైరెక్ట్ ర్ వేజళ్ళ సోమశేఖర్.రావూరి నవీన్.చిలుమూరి దేవదాసు.రావూరి వరప్రసాద్, తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వేసవిలో నీరు ఎక్కువగా తాగండి: డాక్టర్ ప్రవీణ్

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: వేసవిలో ఎండ వేడిమిని తట్టుకొనుటకు నీరు ఎక్కువగా తాగాలని, కాచి చల్లార్చిన నీటిని తాగాలని మారెళ్ళ పిహెచ్‌సి డాక్టర్ సిహెచ్ ప్రవీణ్ గ్రామస్తులకు సూచించారు. మండలంలోని నాయుడుపాలెం పంచాయితీ బలరాం నగర్ కాలనీలోని ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంపులో 45 మందికి చిన్న చిన్న వ్యాధులకు చికిత్సలు, రక్త నమూనాలు, నరాల ద్వారా ద్రవాలు అందించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ నాగేశ్వరరావు, విహెచ్‌ఓలు కిరణ్, జయశ్రీ, ఏఎన్ఎం టి.శిరీష, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



## అంతర్గత సిసి డ్రైనేజీ శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం రైలుపేట 5వ వార్డులో 15 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిసి డ్రైన్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు. ఈ కార్యక్రమంలో పురపాలక కమిషనర్ జి రఘునాథరెడ్డి, మున్సిపల్ ఇంజనీర్ ఎస్ఎస్ కృష్ణారెడ్డి, పట్టణ ప్రణాళిక అధికారి ఎస్ మల్లికార్జునరావు, తెదేపా పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, గిరిజారాణి, తిరువీధుల శంకర ప్రసాద్, సీతాలు, తెదేపా, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## డప్పు శబ్దం రాని పంచాయతీ ఆశీలు వేలంపాట





పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని చందోలు గ్రామం మండలానికి పెద్ద మేజర్ పంచాయతీ అయిన చందోలు గ్రామ పంచాయతీలో పంచాయతీ కార్యదర్శి కొందరు రాజకీయ పార్టీ నాయకులుతో కలిసి గుడ్డు చప్పుడు కాకుండా ఏకపక్ష నిర్ణయంతో గ్రామ ప్రజలకు, పాత్రికేయులకు సమాచారం లేకుండా పంచాయతీ ఆశీలు బహిరంగ వేలం పాట నిర్వహించారని పంచాయతీ కార్యదర్శి ఆదాయానికి అడ్డుకట్ట వేశారని గ్రామ ప్రజలు ఆరోపిస్తూ మండిపడ్డారు. బహిరంగ వేలం పాట నిర్వహించాలని డిమాండ్ చేశారు.

## సౌత్ ఇండియా కరాటేలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు




కొల్లూరు, మేజర్‌న్యూస్: గుంటూరులో జరిగిన మూడవ సౌత్ ఇండియా 2025 ఫ్రెండ్షిప్ కరాటే టోర్నమెంట్స్‌లో కొల్లూరు ఫోర్ ఫ్రంట్ ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు కరాటే టోర్నమెంట్ లో పాల్గొని టీం కటా విభా గంలో మొదట బహుమతి, మరో రెండు టీం విద్యార్థులు రెండవ బహుమ తులను గెలుపొందారు.

## ముమ్మరంగా జవాబుపత్రాల మూల్యాంకనం



బాపట్ల, మేజర్‌న్యూస్: పదవ తరగతి జవాబు పత్రాల మూల్యాంకనం బాపట్ల జిల్లా కేంద్రం పుర పాలక ఉన్నత పాఠశాలలో జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం పర్యవేక్షణలో జరుగుతున్నాయి. మూల్యాంకనం చేసిన జవాబు పత్రాల పునః పరిశీలనలో మార్కులు తేడాలు వస్తే క్రమ శిక్షణ చర్యలు జరిమానా విధించడం జరుగుతుందని కేంద్రాలకు చరవాణిలను పూర్తిగా నిషేధించామని ఎండల తీవ్రత ఎక్కువగా ఉండటంతో ఉపాధ్యాయులకు ఆరోగ్య కేంద్రం అందుబాటులో ఉంచామని తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీరామ్ పురుషోత్తం.

# బాగోగులు స్వయంగా నేనే పర్యవేక్షిస్తా

## తక్షణమే సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలి - కొట్టినా.. తిట్టినా సహించేది లేదు

## శిశుగృహ, బాలసదన్‌లను పరిశీలించిన కలెక్టర్ జె.వెంకటమురళి



బాపట్ల, మేజర్‌న్యూస్: అనాధ శిశువులను నా పిల్లలను చూసుకున్నట్లే చూసుకుంటాను, వారి బాగోగులు స్వయంగా పర్యవేక్షిస్తానని జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు. బాపట్ల పట్టణంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడిచే శిశు గృహ, బాలసదన్‌లను కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. నలుగురు శిశువులే ఉండగా దస్త్రాలలో తొమ్మిది మంది అనాధ శిశువులు ఉండడం ఏమిటని ప్రశ్నించారు. ఏడాది లోపు వయసు ఉన్న నలుగురు శిశువులనే ఇక్కడే ఉంచామని, మిగిలిన చిన్నారులు అంగన్వాడి కేంద్రంలో ఉన్నారని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. అనాధ శిశువులకు అందిస్తున్న పోషణ, వారి సంరక్షణ చర్యలు, ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. సంబంధిత దస్త్రాలను పరిశీలించారు. శిశు గృహ మేనేజర్, మరొక సిబ్బంది విధులకు ఆలస్యంగా రావడంపై చార్జిమెమో జారీ చేయాలని ఆదేశించారు. ఏడాది బాలిక బలహీనంగా ఉండడంపై సిబ్బందిని ప్రశ్నించారు. కొద్దిరోజులుగా ఆ బాలిక ఏమి తింటున్నా వాంతులు అవుతున్నాయని, దీంతో బలహీన పడిందని సిబ్బంది కలెక్టర్ దృష్టికి తెచ్చారు. తక్షణమే జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారితో కలెక్టర్ ఫోన్‌లోనే మాట్లాడారు. ఆ చిన్నారికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. ఏరియా వైద్యశాలలోని చిన్నపిల్లల వైద్యులు ప్రతిరోజు శిశు గృహాన్ని తప్పనిసరిగా సందర్శించాలన్నారు. ఉదయం నుంచి సాయంత్రంలోగా ఒక సమయాన్ని ఎంచుకుని వైద్య పరీక్షలు చేసి వెళ్లాలని ఆదేశించారు. ఆ మేరకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అనాధ శిశువులు ఆశ్రయం పొందుతున్న శిశు గృహంలో సిసి కెమెరాలను యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఇక్కడ పనిచేసే సిబ్బందిలో ఒక ఆయా విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉన్నట్లు ఆరోపణలు వచ్చాయన్నారు. అనాధ పిల్లలను ఆమె కొడుతున్నట్లు సమాచారం వచ్చిందని, అలా చేస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. తక్షణమే సీసీ కెమెరాలు బిగించండి, వాటిని కలెక్టర్, ఎస్పీ, ఐసిడిఎస్‌పిడి, డిఎంహెచ్‌ఓ ఫోన్‌లకు అనుసంధానించాలన్నారు. వారిని నా పిల్లల్లా చూసుకుంటాను. సీసీ కెమెరాలలో నిరంతరం పర్యవేక్షిస్తానన్నారు. వారి మీద ఈగ వాలినా ఒప్పుకునేది లేదు. వారిని కొట్టినా, తిట్టినా, నా పిల్లలను కొట్టినట్లుగానే భావిస్తాను, తక్షణమే వారిపై చర్యలు తీసుకుంటామని మందలించారు. అనాధ పిల్లలపట్ల నిర్లప్తంగా వ్యవహరిస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. మీకిస్తున్న వేతనాలకు న్యాయబద్ధంగా చిత్తశుద్ధితో పనిచేయాలని, పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. అనంతరం బాలసదన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ ఆశ్రయం పొందుతున్న అనాధ బాలికలు, పాక్షిక అనాధ బాలికల వివరాలపై ఆరా తీశారు. బాలికలంతా సమీపంలోని పాఠశాలకు వెళ్లడంతో వసతులు, సౌకర్యాలను స్వయంగా పరిశీలించారు. బంకర్ కాట్స్, బెడ్లు, తాగునీటి వసతి, మరుగుదొడ్ల సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాల సదన్ లోని గదులన్నిటిని పరిశీలించారు. బాలికలను జాగ్రత్తగా చూసుకోవాలని పలు సూచనలు చేశారు. మహిళా శిశు సంక్షేమ శాఖ పిడి డి.రాధా మాధవి, డి సి పి ఓ పురుషోత్తం, తదితరులు ఉన్నారు.



## కానిస్టేబుల్ మృతికి సంతాపం వ్యక్తం చేసిన ఎస్పీ

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం వెదుళ్ళపల్లి పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న 2009 బ్యాచ్‌కు చెందిన కానిస్టేబుల్ పిసి 274 బిల్లా రమేష్ వ్యక్తిగత కారణాలతో వేటపాలెం మండలం, పంచాయతీ పరిధిలో ప్రసాద్‌పేటలోని తన స్వగృహంలో సోమవారం ఫ్యానుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న విషయం విధితమే. మంగళవారం సాయంత్రం ఆయన మృతదేహానికి జిల్లా ఎస్పీ తుషార్‌డూడి ఆదేశాల మేరకు చీరాల రూరల్ సీఐ శేషగిరిరావు వేటపాలెం ఎస్సై వెంకటేశ్వర్లు సారథ్యంలో పోలీస్ లాంఛనాలతో స్థానిక స్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించారు. తోటి ఉద్యోగస్తులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు అంతిమయాత్ర నిర్వహించారు. కానిస్టేబుల్ బిల్లా రమేష్ మృతి పట్ల ఎస్పీ సంతాపం వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి కుటుంబానికి పోలీస్ శాఖ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మరణం అనేది సమస్యకు పరిష్కారం కాదన్నారు సమాజంలో ప్రతి ఒక్కరికి ఏదో ఒక సమస్య ఉంటుందన్నారు. ప్రతి సమస్యకు పరిష్కార మార్గం ఖచ్చితంగా ఉంటుందని సమయస్ఫూర్తితో వ్యవహరిస్తూ సమాలోచన నిర్ణయాలతో ఆ సమస్యలను పరిష్కరించు కోవాలన్నారు. సమస్యలను ధైర్యంగా ఎదుర్కొని వారిపై ఆధారపడి జీవిస్తున్న వారికి అండగా భరోసాగా నిలవాలన్నారు. తొందరపాటు నిర్ణయాలతో బలవన్మరణానికి పాల్పడవద్దని తెలిపారు. మట్టి ఖర్చుల నిమిత్తం కానిస్టేబుల్ కుటుంబ సభ్యులకు రూ.25 వేలు నగదు పోలీసు అధికారులు అందజేసి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

## పి4తోనే పేదరిక నిర్మూలన సాధ్యం

**మొదటి పేజీ తరువాయి** అభివృద్ధికి సహకరించాలి. రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి నిర్మూలనకు ప్రత్యేకంగా ఈగల్ వ్యవస్థ తీసుకొచ్చి ఈగల్ పోలీసు స్టేషన్లు ఏర్పాటు చేశాం. జిల్లా ఆస్పత్రులు, మెడికల్ కాలేజీల్లో డి-ఎడిక్షన్ సెంటర్లు ఏర్పాటు చేసి సమర్ధవంతంగా నిర్వహిస్తున్నాం. దేశంలోనే పెద్ద మొత్తంలో సామాజిక భద్రత ఫించన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీనే. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఏపీలో వృద్ధులకు రూ. 4 వేలు, దివ్యాంగులకు రూ.6 వేల నుంచి రూ.15 వేలు ఫించన్ అందిస్తున్నాం. పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖల అనుసంధానంతో పారిశుధ్య నిర్వహణను మిషన్ల ద్వారా నిర్వహించేందుకు కృషి చేస్తున్నాం. ఇళ్ల నిర్మాణం కోసం కేంద్రం పీఎంఏవై కింద ఇచ్చే దానికి అదనంగా ఎస్టీలకు రూ. 75 వేలు, ఎస్సిలకు రూ. 50 వేలు ఏపీలో కూటమి ప్రభుత్వం ఇస్తోంది. పీఎం ఆదర్శ గ్రామ యోజన కింద కేంద్ర ప్రభుత్వం గ్రామానికి ఇస్తున్న రూ. 21 లక్షల్ని రూ.75 లక్షలు పెంచాలని విజ్ఞప్తి చేస్తున్నా. పుట్టుకతోనే పిల్లల్లో ఆటిజం, వినికిడి లోపాలు గుర్తించేందుకు ప్రత్యేక పరికరాల్ని ప్రతి మెడికల్ కాలేజీల్లో ఏర్పాటు చేసేందుకు కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ సహకారం తీసుకోవాలి. వృద్ధులకు, ట్రాన్స్ జెండర్లకు గుర్తింపు కార్డులు ఇస్తున్నాం. వృద్ధుల కోసం అన్ని జిల్లాల్లో వృద్ధాశ్రమాలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నాం. రూ. 143 కోట్లతో సంక్షేమ వసతి గృహాల్లో మరమ్మతులు చేయిస్తున్నామని, ఎస్సి కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధికి చర్యలు తీసుకుంటున్నామని మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధికి సహకరిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి మంత్రి డోలా ధన్యవాదాలు తెలిపారు.

## పెంచిన గ్యాస్ ధరలు తగ్గించే వరకు ఉద్యమిస్తాం

### ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి




ఒంగోలు, మేజర్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను తక్షణమే ఉపసంహరించాలని ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి అన్నారు. స్థానిక సత్యనారాయణపురంలో ఐద్వా ఒంగోలు నగర కమిటీ ఆధ్వర్యంలో మహిళలు పెంచిన గ్యాస్ ధరలు ఉపసంహరించాలని నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ గృహ అవసరాలకు వినియోగించే సిలిండర్లకు, ఉజ్వల పథకం లబ్ధిదారులకు 50 రూపాయలు చొప్పున పెంచటం దారుణం అన్నారు. పెరుగుతున్న ధరలతో బ్రతుకులు ఎలా సాగించాలని ప్రజలు ఆవేదన చెందుతుంటే ప్రజల నెత్తిన గ్యాస్ సిలిండర్ల భారాన్ని వేయటం అమానుషమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా ఇస్తామన్న సిలిండర్లపై భారం పడుతుందని, ప్రజలకు భారాలవుతాయని తగ్గించే వరకు ఉద్యమించాలని అన్నారు. ఐద్వా నగర కార్యదర్శి జి.ఆదిలక్ష్మి మాట్లాడుతూ గ్యాస్ ధరలతో పాటు పెట్రోల్, డీజిల్ ధరలు నిత్యం కేంద్ర ప్రభుత్వం పెంచుకుంటూ పోతున్నదని, రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీల ధరలు పెంచుతూ సామాన్య మధ్య తరగతి ప్రజల జీవితాలను చిన్నాభిన్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెంచిన ధరలు ఉపసంహ రించే వరకు ప్రజలు ఉద్యమించాలని ఆమె పిలుపు నిచ్చారు. ఐద్వా నాయకులు వై.అంజనీదేవి, కె.రాజేశ్వరి, పి.లక్ష్మి, వై.మల్లేశ్వరి, వి.విజయలక్ష్మి, కె.భారతి, ఎన్.కుసుమ, బి.జ్యోతి, కె.ఈశ్వరమ్మ, పి.సుజాత, యు.ఉష, పద్మ, ఎన్.నాగమణి, పి.పద్మ, సిహెచ్.రమణమ్మ, వెంకటమ్మ పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులకు కలిగి ఉండాలి

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: గోకరాజు నల్లిపోయినవారిపాలెం గ్రామంలో అవేర్నెస్ ప్రోగ్రాం లో భాగంగా కేర్ ఇన్స్టిట్యూషన్ విద్యార్థుల విద్యార్థులను సందర్శించి సైబర్ నేరాలు, ర్యాగింగ్ వలన ఏర్పడు పరిణామాలు, చట్టాలపై చందోలు ఎస్సై వెంకట శివకుమార్ అవగాహన కల్పించారు.





## ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలి

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం బహుజన టీచర్స్ అసోసియేషన్ దశలవారి పోరాటానికి సంబంధించిన పాంప్లెట్ ఆవిష్కరణ స్థానిక అంబేద్కర్ భవన్లో చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కల్లగుంట మోహన్ రావు మాట్లాడుతూ పోరాటం ద్వారా సాధించుకున్న హక్కులను కాలరాస్తూ ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ మహిళ ఉపాధ్యాయులకు సామాజిక న్యాయం చేస్తున్న మెరిట్ కం రోస్టర్ విధానానికి తూట్లు పొడుస్తూ కేవలం మెరిట్ ఆధారంగా ఉపాధ్యాయుల పదోన్నతులకు సంబంధించిన సీనియారిటీ జాబితాలు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన అన్నారు. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పర్రె వెంకట్రావు మాట్లాడుతూ సమస్య పరిష్కారమయ్యే వరకు పోరాటం ఆగదని దశల వారి ఆందోళనలో భాగంగా మొదట 8, 9 తేదీలలో స్పాట్ కేంద్రాల వద్ద నిరసన కార్యక్రమం 10, 11,12 తేదీల్లో ప్రజా ప్రతినిధులకు ప్రాతినిధ్యాలు కార్యక్రమం 17వ తేదీ జిల్లా కలెక్టరేట్ దగ్గర ధర్నా, ఈనెల 25వ తేదీ కమిషనరేట్ ముట్టడి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పారాబత్తిన జాల రామయ్య, రాష్ట్ర కార్యదర్శి మద్దిరాల శరత్ చంద్రబాబు, జిల్లా నాయకులు జగన్నాథం ప్రసాదరావు, పల్లె కృష్ణమూర్తి షేక్ అబ్దుల్లా, మిరియాల వెలుగొండయ్య, గాలిమోటు భాస్కరరావు, దేవరకొండ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు. అన్ని దశలో పోరాటాలను ఉపాధ్యాయులు విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

## ఉపాధి పనులు పరిశీలించిన డ్వామా పిడి

కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: కొనకనమిట్లలో ఉపాధి హామీ పథకం కింద చేస్తున్న ఫారం పాండు పనులను మంగళవారం డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ జోసఫ్‌కుమార్ తనిఖీ చేశారు. పనులు చేస్తున్న తీరు తెన్నులపై అరా తీశారు. పనులు దగ్గర సౌకర్యాలు గురించి అడిగి తెలుసుకున్నారు. పనులు అడిగిన వారందరికీ పనులు కల్పించాలని సూచించారు. వీరితో పాటు ఏపీవో బులెన్రావు, టిఏ, ఎఫ్ఏలు ఉన్నారు.

సూర్య
www.suryaa.com



# జలవనరుల శాఖతో సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే

బాపట్ల, మేజర్‌న్యూస్: వేసవి కాలంలో బాపట్ల నియోజకవర్గంలో చేపట్టే పంట కాలువలు, డ్రెయిన్స్ ల ఆధునికరణ పనుల పై ఇరిగేషన్ అధికారులు, నీటి సంఘాల కమిటిలతో బాపట్ల నియోజకవర్గ శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతులను పూర్తిగా విస్మరించింది అని అన్నారు కనీసం కాలువలో పార మట్టి గాని,



గుర్రపు డెక్క గాని ఏమి తీయలేదు అని అన్నారు.కూటమి ప్రభుత్వం రాగానే నీటి సంఘాల కమిటీలు ఏర్పాటు చేసి నిరంతరం రైతులు అవసరాలు తెలుసుకుని దానికి తగట్టుగా అధికారుల ద్వారా ఎప్పటికప్పుడు ప్రణాళికలు సిద్ధం చేసి రైతుల కోసం పాటుపడుతుంది అని అన్నారు. అదేవిధంగా బాపట్ల నియోజకవర్గం లో టెండర్లు పిలిచిన పనులను వెంటనే ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేయాలనీ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో జలవనురుల శాఖ సూపరడెంట్ ఇంజనీర్ వెంకటరత్నం, డిఈలు, ఏఈలు, నీటి సంఘల ప్రెసిడెంట్ లు, వైస్ ప్రెసిడెంట్ లు పాల్గొన్నారు.

# సఖి వన్ స్టాప్ సెంటర్‌ను తనిఖీ చేసిన కలెక్టర్

బాపట్ల, మేజర్‌న్యూస్: సఖి వన్ స్టాప్ సెంటర్ లో ఆశ్రయం పొందుతున్న బాధిత మహిళల్లో ఆత్మస్థైర్యం నింపాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. బాపట్ల పట్టణంలోని సఖి వన్ స్టాప్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా పరిశీలించారు. గృహ హింస నుంచి రక్షణ కోరి వచ్చే బాధిత మహిళలకు సఖి వన్ స్టాప్ సెంటర్ రక్షణ కవచంలా ఉండాలని కలెక్టర్ చెప్పారు. జిల్లాలో ఏర్పాటైన సఖి వన్ స్టాప్ సెంటర్ మహిళలకు ఎంతో ఉపయుక్తం అన్నారు. సమాజంలో వివిధ రకాలుగా గృహ హింసకు మహిళలు గురవుతున్నారని చెప్పారు. మహిళల హక్కులకు భంగం కలిగించే పరిస్థితి, లైంగిక అవేధింపులు, తదితరమైన ప్రమాదంలో అన్న మహిళలకు రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఇందు కొరకే సఖి వన్ స్టాప్ సెంటర్ ను కేంద్ర, రాష్ట్ర



ప్రభుత్వాలు కలసి ఏర్పాటు చేశాయన్నారు. జిల్లాలో ఎక్కడనుండైనా, ఎలాంటి ప్రమాదకరమైన పరిస్థితుల్లోనైనా మహిళలు ఉన్నట్లు సమాచారం వస్తే తక్షణమే సఖి వన్ స్టాప్ సెంటర్ తమ కార్యకలాపాలను ప్రారంభించాలన్నారు. రాజకీయ ఒత్తిడిలు, ప్రలోభాలకు ఎట్టి పరిస్థితులలో గురికారాదన్నారు. అత్యవసరంగా బాధిత మహిళలు ఈ కేంద్రానికి వస్తే ఐదు రోజులపాటు ఆశ్రయం కల్పించే అంశాలపై ఆయన ఆరా తీశారు. ప్రస్తుతం కేంద్రంలో ఆశ్రయం పొందుతున్న ఓ బాధిత మహిళతో కలెక్టర్ మాట్లాడారు. న్యాయ సలహాలు, సేవలు, వసతి సౌకర్యాలు, సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. ఇక్కడ 14 పోస్టులలో 11 మాత్రమే భర్తీ కాగా, ఒక్కొక్కరిని పిలిచి, వారి విధుల నిర్వహణలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇద్దరు గైర్హాజరు పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక్కడ పనిచేసే సిబ్బంది సకాలంలో విధులకు హాజరు కావాలన్నారు. ఈ కేంద్రానికి పురుషులను ఎట్టి పరిస్థితులలో అనుమతించరాదన్నారు. ఎవరూ ఇక్కడకు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సిబ్బంది చిత్తశుద్ధితో పని చేస్తే బాధిత మహిళలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఆయన వెంట మహిళా శిశు సంక్షేమ శాఖ పిడి డి రాధ మాధవి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ ఎస్ విజయమ్మ, తదితరులు ఉన్నారు.

# స్విమ్మింగ్‌లో జాతీయ స్థాయిలో సత్తాచాటిన బాపట్ల పోలీస్

బాపట్ల, మేజర్‌న్యూస్: పోలీస్ సిబ్బంది క్రీడలలో సత్తాచాటాలని, క్రీడలలో ప్రతిభ కనబరిచే వారిని ప్రోత్సహిస్తామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. మంగళవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో బాపట్ల జిల్లా చందోలు పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ నాగ బ్రహ్మారెడ్డిని జిల్లా ఎస్పీ అభినందించి స్విమ్మింగ్ లో సాధించిన మెడల్స్ తో సత్కారించి ప్రశంసా పత్రాలు అందజేశారు. బాపట్ల జిల్లా చందోలు పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న పిట్టు నాగ బ్రహ్మారెడ్డి 2025 ఫిబ్రవరి 2న విజయవాడలో జరిగిన 25వ కృష్ణా రివర్ క్రాసింగ్ స్విమ్మింగ్ పోటీలలో సత్తా చాటాడు. దుర్గా ఘాట్ నుండి ఈదుకుంటూ 1.5 కిలోమీటర్ల దూరాన్ని 21 నిమిషాలలో పూర్తిచేసి విజేతగా నిలిచాడు. 2025 మార్చి 24 నుండి 28 వ



తేదీలలో గుజరాత్ రాష్ట్రంలోని గాంధీ నగర్ లో జరిగిన 72వ ఆల్ ఇండియా పోలీస్ ఆక్వాటిక్స్ క్లస్టర్ ఛాంపియన్షిప్ 2024-2025 పోటీలలో పాల్గొని సత్తా చాటినాడు. ఇతడు గతంలో కూడా స్విమ్మింగ్ పోటీలలో 4 మెడల్స్ సాధించాడు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ చందోలు కానిస్టేబుల్ పిట్టు నాగ బ్రహ్మారెడ్డి స్విమ్మింగ్ పోటీలలో సత్తాచాటి మెడల్స్ గెలిచి జిల్లా ఖ్యాతిని జాతీయ స్థాయిలో ఇనుమడింపజేయడం అభినందనీయమన్నారు. గతంలో కూడా 4 మెడల్స్ గెలుపొందినాడన్నారు. ఆంధ్రప్రదేశ్ లోని విజయవాడ, గుజరాత్ లోని గాంధీ నగర్ లో జరిగిన స్విమ్మింగ్ పోటీలలో పాల్గొని విజేతగా నిలవడం ఎంతో హర్షించదగ్గ విషయమన్నారు. రాబోయే రోజుల్లో కూడా మరెన్నో క్రీడా పోటీలలో పాల్గొని సత్తా చాటాలని ఆకాంక్షించారు. పోలీస్ శాఖలో విధులు నిర్వహించే పోలీస్ అధికారులు సిబ్బంది బ్రహ్మారెడ్డి స్ఫూర్తితో క్రీడలలో పాల్గొని ప్రతిభ కనబరచాలన్నారు. క్రీడలలో మంచి ప్రతిభ కనబరిచే పోలీస్ అధికారులను సిబ్బందిని ప్రోత్సహిస్తామని ఎస్పీ తెలిపారు.

# క్రీడలు నిర్వహించడం అభినందనీయం

## మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు


సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: పండుగల సందర్భంగా క్రీడలు నిర్వహించడం అభినందనీయమని కనిగిరి మాజీ శాసనసభ్యులు కదిరి బాబురావు అన్నారు. మంగళవారం మండలంలోని శీలంవారిపల్లె గ్రామంలో శ్రీరామనవమి పండుగ సందర్భంగా 22వ ఆర్ సి సి క్రికెట్ పోటీలను మంగళవారం తిలకించి విజేతలకు బహుమతులు అందజేశారు.టోర్నమెంట్ పోటీలలో ప్రథమ బహుమతి 50,116 రూపాయలు కదిరి ప్రకాశరావు, బ్రదర్స్ ,ద్వితీయ బహుమతి 30,116 రూపాయలు మునగల ప్రవీణ్ కుమార్ రెడ్డి,తృతీయ బహుమతి 20,116 రూపాయలు కదిరిరత్నం కుమారుడు శివ,నాలుగవబహుమతి 10,116 ఇరగనిచలపతిరావు సమకూర్చారు.ఈపోటీలలో ప్రథమబహుమతిని శీలంవారిపల్లెకు చెందిన లక్కీ లెవెన్ ,ద్వితీయ బహుమతిని సీఎస్ పురం కు చెందిన చింటూ పాంథర్స్ టీం ,తృతీయబహుమతి శీలం వారిపల్లెకు చెందిన యస్ యస్ యం బి లెవన్స్, చతుర్థ బహుమతి యు యస్ కె ఉదయగిరి టీమ్ గెలుచుకు న్నారు. ఈసందర్భంగా కదిరిబాబురావు మాట్లాడుతూ ప్రతిసంవత్సరం ఆర్ సి సి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినం




దనీయమని శ్రీరామనవమి పండుగకు క్రికెట్ పోటీలు నిర్వహించడం వల్ల యువత చెడు వ్యసనాల బారిన పడకుండా ఎంతో దోహదం చేస్తాయన్నారు.క్రికెట్ పోటీలు యువకుల్లో ఐకమత్యాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.అదేవిధంగా విజయవంతంగా క్రికెట్ పోటీలు నిర్వహించిన కమిటీ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీఎమ్మెల్యే కదిరిబాబురావు, కదిరిప్రకాశరావు, కదిరి పార్థసారథి, ఇరగని చలపతిరావు, కదిరి నరసింహ, ఉప సర్పంచ్ టి.బాబురావు, మాజీ ఎంపీటీసీ మునగల నారాయణరెడ్డి, మునగల వెంకటేశ్వరరెడ్డి, మూరం కాశిరెడ్డి, కదిరి రత్నం, శీలం మాధవరెడ్డి, పిడుగు హరినారాయణ, షేక్ నాయబ్ రసూల్, లింగం జాలయ్య, కంటెవేణు, శీలంవారిపల్లె యూత్ ఫోర్స్, దేవస్థానం కమిటీ పెద్దలు,గ్రామస్థులు, క్రీడాభిమానులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# జిల్లెల్లమూడి అమ్మను దర్శించుకున్న నామన

బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల మండలంజిల్లెలమూడి గ్రామంలో బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ జిల్లెలమూడి అమ్మ జన్మదిన మహెూత్సవంలో సతీ సమేతంగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లెల్లమూడి జనసేన గ్రామ పార్టీ అధ్యక్షులు ఎల్పూరి నాగరాజు,నంగనం సుబ్బరాజు ,నవీన్, జనసేన పార్టీ నాయకులు, వీర మహిళలు, అమ్మవారి యొక్క భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.





# కూచిపూడి నాట్య ప్రదర్శన

బాపట్ల, మేజర్‌న్యూస్: శ్రీరామనవమి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో శ్రీ భవన్నారాయణ స్వామి గుడి ఎదురు రథం బజార్లో శ్రీ వైష్ణవి కూచిపూడి నాట్య కళానికేతన్ వారిచే నిర్వహించారు. ఈ సాంస్కృతిక కార్యక్రమాలలో చొప్పకట్ల వైష్ణవి, జస్విశ్రీ, డాక్టర్ శ్వేతు మాధవి వారి శిష్య బృందంచే నృత్య ప్రదర్శన నిర్వహించారు. ఈ కళా ప్రదర్శన ఆహుతులను చక్కగా అలరింపజేసినది. ఈ కార్యక్రమం బూరుగుల సంగమేశ్వర శాస్త్రి, భావన్నారాయణ, వల్లూరి భవన్నారాయణ తదితరులు పాల్గొని అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

# శంకర్ త్వరగా కోలుకోవాలి: డాక్టర్ లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: సింగపూర్‌లోని స్కూల్లో జరిగిన అగ్నిప్రమాద ఘటనలో అక్కడ చదువుకుంటున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్‌కు గాయాలైన విషయం ఆందోళన కలిగించిందని దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. సింగపూర్ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్న శంకర్ త్వరగా కోలుకోవాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు డాక్టర్ లక్ష్మి తెలిపారు.

# విద్యుత్‌శాఖ అధికారులు తనిఖీలు



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల రూరల్ సెక్షన్ పరిధిలో గృహాలు, వాణిజ్య సముదాయాలపై విద్యుత్ శాఖ అధికారులు సోమవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో బాపట్ల విద్యుత్ శాఖ ఎస్.ఇ. జి.ఆంజనేయులు, బాపట్ల విద్యుత్ శాఖ ఇ.ఇ జి. భాస్కరరావు, విజిలెన్స్ శాఖ అధికారి ఆర్ .విజయ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో 40 బృందాలుగా ఏర్పడి 1176 గృహ సర్వీసులు, 5 వాణిజ్య సర్వీసులు, 2 పరిశ్రమ సర్వీసులను తనిఖీ చేశారు. వాటిలో 134 సర్వీసులు అనుమతించిన లోడు కంటే అదనపులోడు వాడినందుకు గాను 6.7 లక్షల అపరాధ రుసుం విధించారు .ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఎవరైనా విద్యుత్ చౌర్యం చేసినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అదేవిదంగా వినియోగదారులు తమ అదనపు లోడును 50% రాయితీతో చెల్లించ వచ్చునని తెలిపారు. విద్యుత్ చౌర్యం సామాజిక నేరమని అలాంటివారి పై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎవరైనా ఎక్కడైనా విద్యుత్ చౌర్యం జరుగుతున్నట్లు గుర్తిస్తే వెంటనే అధికారులకు తెలియపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు జి. ఆంజనేయులు, జి. భాస్కరరావు, విజిలెన్స్ అధికారి ఆర్ .విజయ్ శ్రీనివాస్, బాపట్ల ఆపరేషన్ ఏ.డి.ఈ టి శ్రీనివాసరావు, ఏ.డి.ఇ లు, ఏఈలు ఆపరేషన్ సిబ్బంది పాల్గొన్నారని బాపట్ల రూరల్ విద్యుత్ రూరల్ ఏఈ వై కోటేశ్వర రావు తెలిపారు.

# రథోత్సవ ఏర్పాట్లుకు సూచనలు చేసిన ఎస్ఐ శివకుమార్



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని అల్లూరు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆలయంలో ఈ నెల 12 తేదీన రథోత్సవం సందర్భంగా బందోబస్తు గురించి అలాగే అక్కడ ఉన్న పరిస్థితుల గురించి ఆలయ కమిటీ వారితో చందోలు ఎస్ఐ వెంకట శివ కుమార్ మాట్లాడి పలు సూచనలు చేశారు.

# అర్జీదారుల్లో ఆనందం నింపాలి


## పెండింగ్ లేకుండా సమస్యలను పరిష్కరించాలి - వీడియో కాన్ఫరెన్స్‌లో జేసి గోపాలకృష్ణ అధికారులకు ఆదేశం






ఒంగోలు, మేజర్‌న్యూస్ :పిజిఆర్ఎస్ వినతులు పెండింగ్ లేకుండా చూడాలని, అర్జీదారులు పూర్తి స్థాయిలో సంతృప్తి చెందే విధంగా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ, అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ నుంచి జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ, రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహశీల్దార్లు, ఆర్ఎస్‌డిటిలు, మండల సర్వేయర్లతో వీడియో కాన్ఫరెన్స్ కాన్ఫరెన్స్ నిర్వహించి రీ సర్వే, నీటిపన్ను, పిజిఆర్ఎస్ గ్రీవెన్స్, 22ఏ పెండింగ్ ధరఖాస్తులు, రెవెన్యూ సదస్సులు, తదితర అంశాలపై మండలాల వారీగా తహశీల్దార్లతో సమీక్షించారు. పిజిఆర్ఎస్ వినతులు పెండింగ్ లేకుండా చూడాలని, అర్జీదారులు పూర్తిస్థాయిలో సంతృప్తి చెందేవిధంగా పరిష్కరించాలని చెప్పారు. రెగ్యులరైజేషన్ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీసర్వే ప్రక్రియను తప్పులు దొర్లకుండా, పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు.నీటి పన్ను వసూళ్లపై దృష్టి సారించాలని రెవెన్యూ అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా రెవెన్యూ అధికారి చినఓబులేసు, కలెక్టరేట్ ల్యాండ్ సెక్షన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సూర్య విద్యానికేతన్‌లో 'గ్రాడ్యుయేషన్ డే' వేడుకలు







ఒంగోలు ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరం లోని అన్నవరప్పాడు 2వ లైనులోని శ్రీ సూర్య విద్యానికేతన్ పాఠశాలలో 25వ గ్రాడ్యుయేషన్ వేడుకలు ఉత్సాహంగా జరుగుతున్నాయి. ముందుగా కరస్పాండెంట్ రామాల వెంకట రామిరెడ్డి, విజయలక్ష్మి, ప్రిన్సిపాల్ బిఎస్ఆర్ శాస్త్రిలు జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం యుకేజీ చిన్నారులకు గ్రాడ్యుయేషన్ కార్యక్రమం నిర్వహించి సర్టిఫికెట్లు అందజేశారు. యుకేజీ చిన్నారి అన్సారియా ఇంగ్లీష్‌లో మాట్లాడిన విధానం తల్లిదండ్రులు ఆశ్చర్యానికి గురి చేసింది. ఆ తరువాత ఎల్‌కెజీ నుండి 5వ తరగతి వరకు పిల్లలు వేర్వేరు పాటలకు వేర్వేరు పద్ధతుల్లో ప్రదర్శన ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ కాలనీ మాధవి, మద్దిరాలపాడు బ్రాంచ్ ప్రిన్సిపాల్ విజయ లక్ష్మి, శ్రీ సూర్య జూనియర్ కళాశాల ఇంచార్జి శారద రాణి, వైజ్ ప్రిన్సిపాల్ అనురాధ, కిండర్ సెక్షన్ ఉపాధ్యాయులు సిద్దిలింగయ్య, అన్వర్, సాయినాథ్, శ్రీనివాసరావు, నరేంద్ర, నాగమణి, సుమ, మణి, టీనా, అసైన, మస్తాన్బీ, ఇందిరా దేవి, తదితరులు పాల్గొన్నారు.

## పాస్టర్ ప్రవీణ్‌కుమార్ మృతికి నిరసనగా పాస్టర్ల శాంతియుత ర్యాలీ

### తహసీల్దార్ మధుసూదన్‌రావుకు వినతి



కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం పాస్టర్ ప్రగడాల ప్రవీణ్ కుమార్ మృతికి నిరసనగా ఐక్యత క్రైస్తవ శాంతియుత ర్యాలీ కొత్తపట్నం బస్టాండ్ సెంటర్ నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు నిర్వహించారు. ఈ ర్యాలీ ముఖ్య ఉద్దేశాన్ని వివరిస్తూ ప్రగడాల ప్రవీణ్ కుమార్ మరణాన్ని మరణానికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇది ముమ్మాటికి హత్యగానే ఉందని తెలిపారు. క్రైస్తవులపై నిరంతరం దాడులు జరుగుతున్నా యని వాటిని రాష్ట్ర ప్రభుత్వం అరికట్టాలని తెలియజేశారు. ప్రవీణ్ కుమార్ మరణాన్ని ప్రభుత్వం నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు. ఈ మరణంతో క్రైస్తవులు భయాందోళనకు గురి చేస్తుందని తెలియజేశారు. అనంతరం తహశీల్ధారు మధుసూదన్‌రావుకు అర్జీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కే.సురేష్, బి.విజయేంద్రబాబు, సమ్యూయల్, శేఖర్ బాబు, శైలేష్, ప్రభుదాసు, హొసన్న, స్టీఫెన్సన్, రాజేంద్ర, జార్జ్, సుభాని, పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## విశేష ఆకర్షణగా చిన్నారుల నృత్య ప్రదర్శన

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని శీలంవారిపల్లె గ్రామంలో శ్రీకోదండరామస్వామి ఉత్సవాల సందర్భంగా సోమవారం రాత్రి గ్రామానికి చెందిన కదిరి వెంకటనరసయ్య లక్ష్మమ్మ ప్లస్ కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇరగనిచలపతిరావు కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో ఒంగోలుకు చెందిన చందు అకాడమీ డ్యాన్స్ చిన్నారులు నిర్వహించిన జానపద, పౌరాణిక నృత్యప్రదర్శన ప్రజలను విశేషంగా విశేషంగా ఆకర్షించింది. ఈసందర్భంగా చిన్నారులు విచిత్ర వేషధారణతో దేవతామూర్తులను ఉట్టిపడేలా విశేష అలంకరణలో శ్రీసీతారాముల కళ్యాణం ప్రదర్శన అద్భుతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శీలంవారిపల్లె గ్రామపెద్దలు, దేవస్థానం కమిటీ నిర్వాహకులు, గ్రామస్థులు విశేష నృత్యప్రదర్శనతో ప్రజలను ఆనందపరచిన చందు అకాడమీ నిర్వాహకులకు చిన్నారులకు గ్రామస్థుల తరపున ప్రత్యేక అభినందనలు తెలువుతున్నట్లు అన్నారు. కార్యక్రమానికి సహకారం అందించిన ఇరగని చలపతిరావు కుటుంబసభ్యులకు కోదండరాంమస్వామి దేవస్థానం కమిటీ, గ్రామస్థుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు కదిరి బాబురావు విద్యాసంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ కదిరిపార్థసారథి అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్థులు భారీసంఖ్యలో పాల్గొన్నారు.



## సచివాలయాన్ని ఎంపిడిఓ ఆకస్మిక తనిఖీ



కొమరోలు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఎడమకల్లు గ్రామ సచివాలయాన్ని మంగళవారం నాడు స్థానిక ఎంపీడీవో మస్తాన్వలి, ఈఓఆర్డి బ్రహ్మయ్యలు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయం లోని రికార్డులను పరిశీలించి సచివాలయ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి ప్రస్తుతం ప్రభుత్వం నిర్వహిస్తున్న సర్వేలను ఎప్పటికప్పుడు పూర్తి చేసుకుంటూ, పై అధికారులకు సమాచారం ఇస్తూ, సమయాన్ని పాటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రభుత్వ కార్యక్రమాలను ముందుకు తీసుకుపోవాలని తెలియజేశారు. అలాగే జిఎస్‌డబ్ల్యూఎస్ యాక్టివిటీస్‌కు సంబంధించి సమీక్ష నిర్వహించి సిబ్బందికి సూచనలు సలహాలు చేయడం జరిగింది. ఫీల్డ్‌లో పనిచేసే సిబ్బంది స్థానిక డిడిఓకు సమాచారం అందించి మూమెంట్ రిజిస్టర్‌లో సమాచారాన్ని తెలియపరుస్తూ ఉండాలని సూచించారు. ఐహెచ్‌హెచ్‌ఎల్‌ల ప్రగతిని తెలుసుకొని వెంటనే గ్రౌండింగ్ చేయని వాటిని వెంటనే గ్రౌండింగ్ చేయించి, మిగతా స్టేజీలలో ఉన్న వాటిని ఆ స్టేజీలు కంప్లీట్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇంటి పన్నుల కలెక్షన్ వివరాలను అడిగి తెలుసుకుని, పీజీఆర్‌యస్ అప్డేషన్ గురించి వివరాలు సేకరించి తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో స్థానిక పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పేస్‌లో ఎలక్ట్రోమాగ్నెటిక్ వేవ్స్, ట్రాన్స్మిషన్ లైన్స్‌పై సెమినార్



టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో డిపార్ట్మెంట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగం ఆధ్వర్యంలో ఎలక్ట్రోమాగ్నెటిక్ వేవ్స్ అండ్ ట్రాన్స్మిషన్‌లైన్ అనే అంశంపై సెమినార్ జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా బిటెక్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 16 సంవత్సరాల అనుభవం కలిగిన బాపట్ల ఇంజనీరింగ్ కాలేజ్ అసోసియేట్ ప్రొఫెస్ డా.జి,చంద్రశేఖర్ రావు విచ్చేశారు. ఆయన ఎలక్ట్రోమాగ్నెటిక్ వేవ్స్ అండ్ ట్రాన్స్మిషన్ లైన్స్ ప్రాధాన్యతను వివరించారు. ఈ సాంకేతికత అనేక రంగాల్లో ఎలా విస్తృతంగా ఉపయోగపడుతోందో, ముఖ్యంగా పారిశ్రామిక, రవాణా, మెడికల్ వంటి విభిన్న రంగాలలో దాని ప్రాముఖ్యతను ఆయన వివరించి, విద్యార్థుల సందేహాలు తొలగించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ డాక్టర్ మద్దిసెట్టి శ్రీధర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కోర్ రంగలో అవగాహన పొందాలి ఎలక్ట్రోమాగ్నెటిక్ వేవ్స్ అండ్ ట్రాన్స్మిషన్ లైన్స్ ద్వారా భూమిపై లేదా భూమి వెలుపల లోతైన అంతరిక్షం వరకు సందేశాలను పంపడానికి ఉపయోగపడుతుందని ఆయన వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జీవికే మూర్తి, డీన్ అకాడమిక్స్ సీవీ సుబ్బారావు, ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ ఎం.అప్పారావు తదితరులు పాల్గొని విద్యార్థులకు ఇలాంటి శిక్షణా ద్వారా నైపుణ్యం మెరుగుపరుచుకోవలని విద్యార్థులను ప్రోత్సహించారు.

## జంగిల్ క్లియరెన్స్ పనులు ప్రారంభించిన తహసీల్దార్ మధుసూదన్‌రావు

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: గ్రామ పంచాయతీ పరిధిలోని జంగిల్ క్లియరెన్స్‌కు మంగళవారం పనులను తాసిల్దార్ మధుసూదన్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలోని జంగిల్ క్లియరెన్స్‌కు పంచాయితీ నుండి రెండు లక్షల రూపాయలు నిధులు కేటాయించినట్లు తెలియజేశారు. గ్రామంలోని జంగిల్ ఉన్నచోట్ల శుభ్రపరచడానికి అలాగే తాసిల్దార్ కార్యాలయం ఎదురు ఉన్న అన్న ట్యాంక్ చెరువు చుట్టూ జంగిల్ క్లియరెన్స్ చేసి వాకింగ్ ట్రాక్ ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు పంచాయితీ కార్యదర్శి సంపత్ కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మధుసూదన్‌రావు, గ్రామ సర్పంచ్ మాకాని శ్రావణి, డిప్యూటీ తాసిల్దార్, గ్రామ టిడిపి నాయకులు సింగిరి శ్రీను, లక్ష్మీనారెడ్డి, నాంచార్లు తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com



## ప్రసన్నాంజనేయస్వామి ధ్వజస్తంభం తొలగింపు



అద్దంకి , మేజర్‌న్యూస్: శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి ఆలయం ధ్వజ స్థంభం మంగళవారం తొలగించారు. అధికారుల పంచనామా అనంతరం యంత్రాల సాయంతో ధ్వజస్థంభం తొలగించారు. సోమవారం ఉదయం ద్వారకాతిరుమల నుంచి వచ్చిన ఋత్విక్ లు, స్థానిక అర్చకులు సమక్షంలో ప్రత్యేక పూజలు జరిగాయి. ధ్వజస్థంభ దాత మేదరమెట్ల శంకరారెడ్డి, ఆయన కుటుంబీకులు ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మంగళవారం ఉదయం ద్వారకాతిరుమల, శృంగేరి పీఠం ప్రతినిధులు, వేదపండితులు, అర్చకులు, పట్టణ ప్రముఖులు, సహాయ కమిషనర్ ఎం. తిమ్మానాయుడు సమక్షంలో యంత్రాల సాయంతో తొలగించారు. అనంతరం రెవిన్యూ నుంచి ఆర్ ఐ శంకర్, వి ఆర్ ఓ ప్రభాకర్, పోలీసు శాఖ నుంచి ఎస్ ఐ ఖాదర్ భాషా, ఏ ఎస్ ఐ వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ నుంచి సెక్రటరీ చెన్నయ్య, దేవాదాయశాఖ అధికారుల సమక్షంలో పంచనామా నిర్వహించి ధ్వజస్థంభం గర్భం లోని వస్తువుల్ని గుర్తించారు. అధికారులతో పాటు పట్టణ ప్రముఖులు సందిరెడ్డి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి సమస్య లేకుండా చూడాలి: చైర్మన్ పిచ్చయ్య



దర్శి, మేజర్‌న్యూస్: దర్శి నగర పంచాయతీ పరిధిలో మంచి నీటి సమస్య లేకుండా చూడాలని అధికారులును చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య ఆదేశించారు. 10 వార్డులో మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య పర్యటించాను న్నారు. ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కొన్ని చోట్ల సైడ్ కాలువలు ఏర్పాటు చేసే విధంగా అధికారులకు ఆదేశించారు. వేసవికి ఇబ్బంది లేకుండా మంచినీటి పైప్ లైన్లు ఏర్పాటు చేసే విధంగా అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ దత్తు, దినకర్ మున్సిపల్ ఏఈ శ్రీనివాస్, వర్క్ ఇన్స్పెక్టర్ దేవ, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## సింగరకొండ ఆలయాలను సందర్శించిన శృంగేరి పీఠం ప్రతినిధులు



అద్దంకి మేజర్‌న్యూస్: సింగరకొండ లోని ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం, శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానాలను శృంగేరి పీఠం ప్రతినిధులు శమంతక శర్మ ఆధ్వర్యంలో విద్యాశంకర బృందం మంగళవారం సందర్శించారు. మే 19వ తేదీన జరగనున్న కుంభాభిషేకం కార్యక్రమానికి శృంగేరి పీఠాధిపతులు రానున్న నేపథ్యంలో వీరి పర్యటనకు ప్రాధాన్యత సంతరించుకుంది. సందర్భంగా వచ్చిన ముందుగా రెండు ఆలయాలలోనూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థాన సహాయ కమిషనర్ తిమ్మా నాయుడు, శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఈవో మద్దినేని శ్రీనివాసరావులు శేష వస్త్రాలు అందించారు. అనంతరం కుంబాభిషేకం ఏర్పాట్లపై ఆలయ అధికారులతో చర్చించారు.



## ఆధార్ కేంద్రం సద్వినియోగం చేసుకోవాలి

### టిడిపి నేత చెరుకుపల్లె వెంకటరెడ్డి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రభుత్వం కల్పిస్తున్న ప్రత్యేక ఆధార్ కేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల తెలుగు యువత ప్రధానకార్యదర్శి చెరుకుపల్లె వెంకటరెడ్డి అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలంలోని ఉప్పలపాడు సచివాలయంలో మంగళవారం ప్రత్యేక ఆధార్ నమోదు కేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సచివాలయం పరిధిలోని ఉప్పలపాడు, గుంతచెన్నంపల్లె పంచాయతీలకు చెందిన వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు అదేవిధంగా 0 నుండి 6 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ఆధార్ క్యాంపులో చిన్నపిల్లల ఆధార్ నమోదు సహా పలువురికి చెందిన చిరునామా మార్పులు, పేర్లు తదితర సవరణలు చేసినట్లు మొత్తం 27మందికి ఆధార్ నమోదు సవరణలు చేసినట్లు ఇఓపిఆర్డీ, పంచాయతీ కార్యదర్శి రవణయ్య తెలిపారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ కనిగిరి శాసన సభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ప్రత్యేకంగా గ్రామాల్లో ఆధార్ కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో చెరుకుపల్లె వెంకటరెడ్డి, పంచాయతీ కార్యదర్శి, ఇఓపిఆర్డీ రమణయ్య, ఆధార్ నమోదు డిజిటల్ అసిస్టెంట్లు మమత, నరేష్ కుమార్, సచివాలయ, అంగన్వాడీ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీకోదండ సీతారాముల పట్టాభిషేకం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని శీలంవారిపల్లె గ్రామంలో శ్రీరామనవమి పండుగ సందర్భంగా శ్రీకోదండసీతారామ కళ్యాణ మహోత్సవాలు సోమవారం రాత్రి శ్రీకోదండ సీతారాముల పట్టాభిషేకంతో విజయవంతంగా ముగించారు. ఈ సందర్భంగా సోమవారం ఉదయం స్వామివార్లకు వసంతోత్సవం నిర్వహించి కోలాహలంగా యువకులు, మహిళలు రంగులు, గులాములు చల్లుకుంటూ సందడి చేశారు. అనంతరం స్వామివార్లకు పట్టువస్త్రాలు పూలమాలలతో అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. అనంతరం వన విహార యాత్ర, లంకా దహనం చేసి కర్పూర హారతులు ఇచ్చారు. అదేవిధంగా రాత్రి దేవస్థానంలో స్వామి వార్లకు పూజలు చేసి అనంతరం స్వామివారి కళ్యా ణ ఉత్సవ విగ్రహామూర్తులకు ప్రత్యేకంగా అలంకరి ంచిన పీఠంపై ప్రతిష్టించి అర్చకులు ఉమామహే శ్వరశర్మ ఆధ్వర్యంలో పూజలు చేసి అనంతరం శ్రీకోదండ సీతారాముల పట్టాభిషేకం వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు కుటుంబ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## మార్కెట్‌కు అనుగుణంగా అమ్మకాలు చేసుకోవాలి




టంగుటూరు, మేజర్‌న్యూస్: పొగాకు రైతులు మార్కెట్‌కు అనుగుణంగా అమ్మకాలు చేసుకో వాలని భారత పొగాకు బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ విశ్వ శ్రీ పేర్కొన్నారు. స్థానిక పొగాకు వేలం కేంద్రా న్ని మంగళవారం ఆమె సందర్శించి వేలం ప్రక్రి యను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండెలలో మగ్గిన పొగాకు బేళ్ళను కట్టుకొని అమ్మకానికి తీసుకురావాలని తెలిపారు. ఇప్పుడున్న మార్కెట్‌ను చూసి ఖర్చులు పెంచుకోకుండా పొగాకు సాగు ఖర్చులు తగ్గించుకోవాలని తెలిపారు. ప్రతి రైతు పొగాకు బోర్డు సూచించిన ఆథరైజ్డ్ ఏరియాకి కట్టుబడి ఉండి, బోర్డు అనుమతి మేరకే సాగు చేయాలని రైతులకు తెలిపారు. మంగళవారం కట్టుబడి పాలెం, కమ్మవారిపాలెం గ్రామానికి చెందిన రైతులు 435 పొగాకు బెళ్ళు వేలం కేంద్రానికి తీసుకొని రాగా అందులో 337 బిల్లు కొనుగోలు చేశారు. సరాసరి ధర రూ.263.30లు ధర పలికింది. ఈ కార్యక్రమంలో పొగాకు బోర్డు వైస్ చైర్మన్ బొడ్డపాటి బ్రహ్మయ్య, సెక్రటరీ ఇంచార్జ్ దివి వేణుగోపాల్, ప్రాంతీయ రీజనల్ మేనేజర్ లక్ష్మణ రావు, వేలం నిర్వహణాధికారి అట్లూరి శ్రీనివా సరావు, బోర్డు సిబ్బంది, పొగాకు రైతులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశాడే సమావేశం



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, దోర్నాల సబ్ యూనిట్ పరిధిలోని కొర్రప్రోలు గ్రామంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ టి.వెంకటేశ్వర్లు, జిల్లా మలేరియా అధికారి నరెడ్ల మధుసూదనరావు ఆదేశాల మేరకు ఆశా డే మీటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫ్రైడే డ్రై డే, వడ దెబ్బ కార్యక్రమం గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇంట్లో, పరిసరాలలో నిల్వ నీరు లేకుండా చూసుకోవాలని తద్వారా వచ్చు మలేరియా, డెంగ్యూ, చికన్ గున్యా, ఫైలేరియా, మెదడు వాపు వ్యాధులూ నివారించవచ్చునని తెలిపారు. వాతావరణంలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్న కారణంగా వృద్ధులు, పిల్లలు, గర్భిణీ స్త్రీలు తగు జాగ్రత్తలు తీసుకోవాలి అని కూడా చెప్పారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ సిహెచ్. రమేష్ బాబు, మలేరియా సూపర్వైజర్ కందుల ఇశ్రాయేలు, రాఘవేంద్ర, మస్తాన్ బీ, హెచ్‌వీ, ఆరోగ్య కార్యకర్తలు, ఆశాలు పాల్గొన్నారు.

## విఆర్‌ఏల సమస్యలు పరిష్కరించాలి



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: విఆర్‌ఏల సమస్యలు పరిష్కరించాలని తహసీల్దార్ లక్ష్మి నారా యణకు సిఐటియు నాయకులు బోడపాటి హను మంతరావు వినతిపత్రంను అందచేశారు. నామీనీలను విఆర్‌ఏలు గుర్తించాలని విఆర్‌ఓలుగా ప్రమోషన్ కల్పించాలని రాత్రి డ్యూటీ లనురద్దు చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో వి.ఆర్.ఎలు వరగని యేసయ్య, పొట్లూరి జ్యోతి, తప్పేట కోటయ్య, జి.గంగరాజు, పి.వెంకటయ్య, కోటయ్య పాల్గొన్నారు.



## రాతి ముఖమండప నిర్మాణానికి దాతల విరాళాలు

అద్దంకి, మేజర్‌న్యూస్: సింగరకొండ లోని ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థాన రాతి ముఖ మండప నిర్మాణానికి ఇరువురు దాతలు 2 లక్షల రూపాయల విరాళాలను మంగళవారం ఆలయ సహాయ కమిషనర్ తిమ్మానాయుడికి అందించారు. పట్టణంలోని నర్రావారిపాలెం కు చెందిన దివంగత నర్రా వెంకటరావు రంగనాయకమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు – కోడలు నర్రా గోపాల్ రావు బసవమ్మ దంపతులు రూ.1,00,116, తిమ్మసముద్రం గ్రామానికి చెందిన నాయుడు వీరయ్య చౌదరి రాజ్యలక్ష్మి దంపతులు రూ.1,00,116 ఆలయ సహాయ కమిషనర్ తిమ్మానాయుడికి అందజేయగా ఆయన తగు రసీదు ను దాతలకు అందించారు.

## పోషన్ పక్వాడాపై ర్యాలీ



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: అమృతలూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో భట్టిప్రోలు సెక్టార్ పరిధిలో మంగళవారం స్థానిక మండల కార్యాలయం వద్ద పోషణ్ పక్వాడ పై ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని. జడ్పీటీసీ తిరువీధుల ఉదయ భాస్కరి ప్రారంభించి మాట్లాడుతూ ఐ సిడియస్ ద్వారా సరఫరా చేసే పౌష్టికాహారాన్ని సద్వినియోగ పరుచుకోవాలన్నారు. ఏ సి డి పి ఓ విజయ రాణి మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం క్యాన్సర్ కారకమని, తల్లిపాలు పుత్తడి పోత పాలు ఇత్తడి అనే నినాదాన్ని వివరించారు. బిడ్డకు తల్లిపాలు శ్రేష్టం అనే అంశాన్ని వివరించారు. ఎంపీడీవో ఎస్ వెంకటరమణ, సూపర్వైజర్ సంపూర్ణ, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కారం కోసమే గ్రామసభలు

### - తహశీల్దార్ శ్రీనివాసులు



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఉలవపాడు సచివాలయం-3లో తహశీల్దార్ టి.శ్రీనివాసులు ఆధ్వర్యంలో మంగళవారం గ్రామసభ జరిగింది. గ్రామ సభలో ప్రజల నుంచి 3 అర్జీలు వచ్చాయని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ప్రజల సమ స్యల పరిష్కారం కోసమే గ్రామ సభలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మండల పరిధిలో రెవెన్యూ సమస్యలు ఏమైనా ఉంటే గ్రామ సభల్లో తమ దృష్టికి తెస్తే త్వరిత గతిన పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవలసిందిగా తహశీల్దార్ కోరారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో దానియేలు, రెవెన్యూ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళా ఉద్యోగుల సమస్యలపై ఉద్యమించాలి: కిరణ్‌కుమార్‌రెడ్డి

**ప్రభుత్వ ఉద్యోగుల మహిళా జిల్లా నూతన కమిటీ ఏకగ్రీవం**



ఒంగోలు, మేజర్‌న్యూస్: మహిళా ఉద్యోగుల సమస్యలపై నిరంతరం ఉద్యమించాలని ఏపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు చిన్నపరెడ్డి కిరణ్ కుమా ర్‌రెడ్డి సూచించారు. మంగళవారం నగరంలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘ కార్యాలయంలో ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు చిన్నపరెడ్డి కిరణ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా మహిళా విభాగం ఏర్పాటు చేశారు. మహిళా విభాగం జిల్లా చైర్‌పర్సన్‌గా డాక్టర్ కాట్రగడ్డ రజిత మానస, జిల్లా కన్వీనర్‌గా వనజ, జిల్లా ట్రెజరర్‌గా ప్రసన్న నియమించబడ్డారు. అదే విధంగా కో చైర్మన్లుగా శ్రీదేవి, గౌరీ, అనుపమ, గురుదేవి, సునీత, కో కన్వీనర్లుగా సుజాత, నాగమణి, త్రివేణి, ప్రసన్న, జి.సుజాత, ప్రతిమ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా విభాగం చైర్మన్ అయినటువంటి రజత మానస మాట్లాడుతూ జిల్లాలో వివిధ శాఖలలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను తమ దృష్టికి తీసుకు వచ్చినచో వాటికి తగు పరిష్కారం చూపగలమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వరకుమార్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, పట్టణ అధ్యక్షులు మోటార్ శ్రీనివాసరావు, ఒంగోలు తాలూకా అధ్యక్షులు సురేష్ బాబు, గోపి కృష్ణ, బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన వంటగ్యాస్ ధరను వెంటనే తగ్గించాలి

**ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి డిమాండ్**



ఒంగోలు, మేజర్‌న్యూస్: ధరల భారాలు తగ్గిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన పాలకులు ప్రజల మీద మోయలేని భారాలు మోపటం దుర్మార్గమని ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి అన్నారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా కమిటీ సమావేశం స్థానిక ఎల్బీజీ భవన్ లో మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరను వెంటనే ఉపసంహరించుకోవాలి డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చాక సంపన్నులకు వరాలు ప్రకటిస్తూ, సామాన్యులపై భారాలు మోపుతుందని విమర్శిం చారు. మోడీ అధికారంలోకి వచ్చేనాటికి 450 రూపాయలు ఉన్న గ్యాస్ బండధర ఇప్పుడు 900 చేరిందని ఆ గ్రహం వ్యక్తం చేశారు. ఈ పెంచిన గ్యాస్ ధర వెంటనే తగ్గించాలని, లేకపోతే మహిళల ఆగ్రహానికి ప్రభుత్వాలు గురికాక తప్పదని అన్నారు. ఐద్వా ఆధ్వర్యంలో గ్యాస్ ధరల భారాలకు వ్యతిరేకంగా మహిళలు నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈసమావేశానికి ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి జి.ఆదిలక్ష్మి అధ్యక్షత వహిం చారు. సమావేశంలో జిల్లా నాయకులు యన్. మాలతి, ఎస్కే. నాగూర్‌బి, కే.రాజేశ్వరి, కే. లక్ష్మీప్రసన్న, బి.రాజ్యలక్ష్మి, బి.పద్మ, పాల్గొన్నారు.

# ఒకేసారి పన్ను చెల్లిస్తే 5 శాతం రాయితీ

**మున్సిపల్ కమిషనర్ వై.రామకృష్ణయ్య**



చీమకుర్తి, మేజర్‌న్యూస్:2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆస్తి పన్ను మరియు ఖాళీ స్థలము పన్నులు మొత్తము ఒకేసారి చెల్లించిన యెడల పన్ను మొత్తం పై 5శాతం రాయితీ ఇస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని మున్సిపల్ కమిషనర్ వై రామకృష్ణయ్య తెలిపారు. కావున చీమకుర్తి పట్టణ ప్రజలు ఆస్తి పన్నులు, ఖాళీ స్థలం పన్నులు ఈ నెల 30వ తేదీ లోపు చెల్లించి 5 శాతం రాయితీ పొందవచ్చునని, 30వ తేదీ లోపు చెల్లించిన వారికి మాత్రమే 5 శాతం రాయితీ ఇవ్వడం జరుగుతుందని, సెలవు దినాలలో కూడా పన్నులు చెల్లించేందుకు మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని, కావున ఈ అవకాశాన్ని చీమకుర్తి పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకొని, మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ వై రామకృష్ణయ్య కోరారు.

# టిడిపి కార్యకర్తకు టిడిపి సభ్యత్వం భరోసా

**యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్‌సాగర్**



దొనకొండ, మేజర్‌న్యూస్: మండలంలోని వద్దిపాడు పంచాయతీలోని కలివెలపల్లి గ్రామంలో ఇటీవల తెలుగుదేశం పార్టీ కార్యకర్త శ్రీరామ్ వెంకటయ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. అతనికి టిడిపి సభ్యత్వం ఉండటంతో దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ఆదేశానుసారం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమ నిధి నుంచి రూ.5లక్షలు వారి కుటుంబ సభ్యుల అకౌంట్‌లో జమచేయటం జరిగినది. మంగళవారం దొనకొండ మండల టిడిపి కార్యకర్తల సమావేశంలో మృతి చెందిన శ్రీరామ్ వెంకటయ్య కుటుంబ సభ్యులు డా.గొట్టిపాటి లక్ష్మీ, డా.కడియాల లలిత్ సాగర్‌ని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దొనకొండ మండల పార్టీ అధ్యక్షులు శివకోటేశ్వర రావు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రకాష్‌గుప్తా జయంతి




ఒంగోలు, మేజర్‌న్యూస్: బియస్‌యన్‌యల్ సంస్థలో రిటైర్ ఉద్యోగులకు ప్రభుత్వ ఫించ్ను సౌకర్యం కల్పించిన మహనీయుడు కీ.శ కామ్రేడ్ ఓం ప్రకాష్ గుప్తా 103వ జయంతిని స్థానిక టెలిఫోన్ ఎక్స్ఛేంజి ఆవరణ నందు ఎన్‌ఎఫ్‌టిఇ యూనియన్ జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ వి.రామలింగం అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రంలొ జిల్లాలో యన్‌యఫ్‌టిఇ యూనియన్ సభ్యులు, పెన్షనర్లు పాల్గొని ఆ మహనీయునికి శద్ధంజలి ఘటించి వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో యన్‌యఫ్‌టిఇ సీనియర్ నాయకులు కర్లపూడి అంజయ్య, పెన్షనర్ అసోషియేషన్ జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ ఆర్.నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి అబ్దుల్ రౌఫ్ పాల్గొన్నారు. సీనియర్ నాయకులు కామ్రేడ్ బాలసుబ్రమణ్యం, వెంకటయ్య, పెండ్యాల ఆంజనేయులు తదితరులు కామ్రేడ్ ఓం ప్రకాష్ గుప్తా సేవలను గురించి యస్‌కె అబ్దుల్ రవూఫ్ జిల్లా కార్యదర్శి, యన్‌యఫ్‌టిఇ సభకు వివరించారు.

# గిరిజన యానాదులకు ఈ-శ్రమ కార్డులు

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ గిరిజన యానాది సేవా సంఘం, అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం, ఏఐటియుసి అనుబంధం భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈ-శ్రమ కార్డులు ఒంగోలులోని గిరిజన భవన్‌లో మంగళవారం యానాదులకు తీయించారు. ఈ సందర్భంగా అఖిలభారత గిరిజన ఉద్యోగుల సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు డాక్టర్ ఈగ శ్రీనివాసరావు, భవన నిర్మాణ కార్మికుల సంఘం జిల్లా కార్యదర్శి భూదూరి హరికృష్ణ మాట్లాడుతూ దేశంలో ఈ శ్రమ పోర్టల్లో కార్మికులు రిజిస్ట్రేషన్ చాలా వేగవంతంగా జరుగుతుంటే గిరిజన ప్రజలకు గిరిజన నాయకులకు ఈ శ్రమ కార్లు గురించి అంతగా అవగాహన లేకపోవడం విచారకరమన్నారు. ఈ నేపథ్యంలో ఏఐఎస్టిఈఏ, ఏపీ-జీవైఎస్ఎస్, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అవగాహన కల్పించి కార్మికులకు ఈ-శ్రమ కార్డులను తీయించి ఇచ్చామన్నారు. గిరిజన ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రిమ్స్ ప్రొఫెసర్ డాక్టర్ బాలాజీ నాయక్, ఓఎంసీ ఆడిట్ ఆఫీసర్ ఇండ్ల సాంబశివరావు, ఎలక్ట్రికల్ డిఈ సుధీర్ బాబు, రిమ్స్ ప్రొఫెసర్ డాక్టర్ సిహెచ్ సుధాకర్ బాబు, సనాతన హిందూ ధర్మ సాధన పరిషత్ ట్రస్ట్ జనరల్ సెక్రెటరీ సుదర్శన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# అనధికార ఫ్లెక్సీలను స్వచ్ఛందంగా తొలగించుకోవాలి: సిఐ



చీమకుర్తి, మేజర్‌న్యూస్: అనధికార ఫ్లెక్సీలను ఏర్పాటు చేసినట్లయితే స్వచ్ఛందంగా తొలగించుకోవాలని చీమకుర్తి సీఐ సుబ్బారావు కోరారు. మంగళవారం చీమకుర్తి మున్సిపల్ కార్యాలయంలో రామతీర్థం తిరునాళ్ల మరియు చీమకుర్తి పట్టణంలో జరుగు మందిరాల సంబరాలకు సంబంధించి సంబంధించి ఫ్లెక్సీలు ఏర్పాటుపై అన్ని పార్టీలు, ఫ్లెక్సీల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ వై రామకృష్ణయ్య అధ్యక్షత వహించారు. ఈనెల 11, 12వ తేదీలలో చీమకుర్తి పట్టణంలో జరుగు మందిరాల సంబరాలు మరియు రామతీర్థం తిరునాళ్ళ సందర్భంగా 9వ తేదీ నుండి 12వ తేదీ వరకు చీమకుర్తి పట్టణ మరియు చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజలు రామతీర్థం నిది వద్దకు ప్రభలు (తడికలు) తీసుకొని వెళ్తున్న సందర్భంగా, పట్టణంలో అనధికార ఫ్లెక్సల విషయమై శాంతి భద్రతలకు భంగం కల్గించే అవకాశం ఉన్నదనీ గుర్తించామన్నారు. కావున అనధికార ఫ్లెక్సీ లను స్వచ్ఛందంగా తొలగించవలసినదిగా,లేనియెడల అనధికార ఫ్లెక్సలను పోలీసు వారి సమక్షంలో మున్సిపల్ సిబ్బందిచే తొలగించబడునని తెలియజేశారు. ఈ సమావేశంలో అన్ని పార్టీల నాయకులు, ఫ్లెక్సీల ఏజెన్సీదారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రుణాల పేరుతో మోసం: కేసు నమోదు

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: లోన్‌లు ఇప్పించడంతో పాటు వ్యాపారాలలో పెట్టుబడి పెడితే భారీగా లాభాలు వచ్చేలా చేస్తామని పలువురిని నమ్మించి లక్షల రూపాయలు అక్రమంగా కాజేసిన వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. ఎస్సై వివరాల మేరకు నాగులుప్పలపాడు గ్రామానికి చెందిన కోటి విజయ్ కుమార్ ఆయన కుమార్తె కోటి స్మైలీ అను వారు చాలా మంది వ్యక్తుల దగ్గర నుండి పిఎంఈజీపీ లోన్ లు ఇప్పిస్తామని నమ్మబలికి ఈదుమూడి గ్రామానికి చెందిన మహిళ వద్ద నుండి 10 లక్షల రూపాయలు కాజేయడం తో పాటు బాతుల వ్యాపారం పేరుతో జిల్లా వ్యాప్తంగా అనేక మంది నుండి లక్షల రూపాయలలో డబ్బులు వసూలు చేసి అనంతరం వ్యాపారం లేదు నష్టాలు వచ్చాయని అమాయకులను మోసం చేసిన కేసులో బాధితుల పిర్యాదు మేరకు కోటి విజయ్ కుమార్, కోటి స్మైలీలపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

# పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి

**మండల రైతుల ఆవేదన**

త్రిపురాంతకం మేజర్‌న్యూస్: మండలంలో ఈ సంవత్సరం రైతుల పండించిన మిర్చి, వరి, మినుము పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని మండల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరి సాగుకు దుక్కులు దున్నిదమ్ము చేసి వరి నాట్లు వేసి పంట దశలో వచ్చేవరకు అవసరమైన పోషక విలువలు కలిగిన ఎరువులు తెగుళ్ళ నివారణకు క్రిమిసంహారక మందులు కూలీలకు తదితర సంబంధం అయిన పనులకు రైతులు లక్షల్లో పెట్టుబడి పెడితే వడ్లు 1800 మిర్చి 12000 మినుములు 6800 రూపాయలు వ్యాపారులు సిండికేట్ అయి ఇస్తున్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోలు డీజిల్ ధరలను ధరలను నియంత్రించలేదు ఎరువులు క్రిమిసంహారక మందులు ధరలు కూడా వ్యాపారుల ఇష్టానుసారంగా రైతులకువిక్రయించిన రైతుల దయనీయమైన దుస్థితిని పాలకులు అధికారులు పట్టించుకోకపోవడంతో గిట్టుబాటు ధరలు లేక రైతులు నానా అవస్థలు పడుతున్నారు ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని రైతుల పంటలకు గిట్టుబాటు ధర కల్పించి ప్రభుత్వమే రైతులు అన్ని విధాల ఆదుకోవాలని మండల రైతులు ప్రభుత్వానికి పాలకులకు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# కారు ఢీకొని ద్విచక్రవాహనదారునికి గాయాలు



నాగలుప్పలపాడు, మేజర్ న్యూస్: మండలంలోని తహసీల్దార్ కార్యాలయం సమీపంలో 216 రహదారిపై కారు ఢీకొని ద్విచక్రపై వెళ్తున్న చదలవాడ గ్రామానికి చెందిన బేల్దారి మేస్త్రి హరిబాబు నాగులుప్పలపాడు నుండి స్వగ్రామం వెళుతున్న క్రమంలో ఎదురుగా వస్తున్న కారు ఢీకొనడంతో గాయాల పాలయ్యారు. క్షతగాత్రుడిని 108 అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు.

సూర్య
www.suryaa.com



## అనుమానాలుంటే నివృతి చేసుకోవాలి: ఆర్డీవో



చీరాల, మేజర్‌న్యూస్ : రాజకీయ పార్టీ నాయకులకు నియోజకవర్గ ఓటర్ల ఎన్రోల్మెంట్ విషయమై ఇలాంటి అనుమానాలు ఉన్న నివృత్తి చేసుకోవాలని ఆర్డీవో టి. చంద్రశేఖర్ నాయుడు అన్నారు. మంగళవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో పలు రాజకీయ నాయకులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 218 బూతుల్లో సౌకర్యాలు, అసౌకర్యాలు, బూత్‌లలో ఓటర్ల సంఖ్య, కొత్తగా ఓటర్ చేర్పులు, మరణించిన వారిని తొలగించుట, ఇప్పటివరకు చీరాల నియోజకవర్గంలో 98860 పురుషులు, 104094 మహిళలు, 87 థర్డ్ జెండర్, మొత్తం 202977 మంది ఓటర్లు ఉన్నారని రానున్న కాలంలో ఈ ఓటరులు ఇంకా పెరుగుతారని తధానుగుణంగా పోలింగ్ బూత్ కుల సంఖ్య పెరుగుతుందని దానికి అనుగుణంగా పోలింగ్ బూతులు పెంచుకోవాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. ఈ విషయంలో రాజకీయ పార్టీలకు ఏదైనా అనుమానాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో చీరాల ఎమ్మార్వో గోపికృష్ణ కూడా పాల్గొన్నారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ చీరాల ప్రాంతీయ కార్యదర్శి ఎన్ బాబురావు, తెలుగుదేశం పార్టీ కీర్తి ప్రసాద్, గజవల్లి శ్రీనివాసరావు, జనసేన పార్టీ గూడూరు శివరాం ప్రసాద్, బిజెపి నాయకులు పింజెల భరణిరావు తడవత్తి చంద్ర, లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ శీలం రవి, బీఎస్పీ పార్టీ భగత్ సింగ్, కాంగ్రెస్ పార్టీ మల్లెల బుల్లిబాబు, తదితరులు పాల్గొన్నారు.







## సమస్యల సత్వర పరిష్కారానికే ప్రజాదర్బార్

### టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

దొనకొండ, మేజర్‌న్యూస్: ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తెలిపారు స్థానిక ఎంపీడీవో కార్యాలయం పక్కన గల రైతు సేవ కేంద్రం ప్రాంగణ ఆవరణలో మంగళవారం ప్రజాదర్బార్ నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ప్రజా సమస్యల గురించి పట్టించుకోకుండా గాలికి వదిలేయడంతో దీర్ఘకాలికంగా సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సమస్యలపై దృష్టి సారించి పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు తమ సమస్యలను ప్రజాదర్బార్ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలన్నారు. కష్టపడి పనిచేసిన కార్యకర్తలు అందరికీ న్యాయం చేస్తాం. టిడిపి కార్యకర్తల త్యాగాలు మరువలేని అని టిడిపి కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తలందరికీ తగిన గుర్తింపు ఇస్తామని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు ఎంపీడీవో కార్యాలయం పక్కన గల రైతు సేవ కేంద్రం ప్రాంగణ ఆవరణలో మంగళవారం జరిగిన కార్యకర్తల సమావేశంలోదర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ డాక్టర్ కడియాల లలిత్ సాగర్‌లు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సంక్షేమం అభివృద్ధి నినాదంతో ముందుకు వెళ్తున్నారని దర్శి నియోజకవర్గన్ని అభివృధి చేసేందుకు శక్తి వంచన లేకుండా తన వంతు కృషి చేస్తానన్నారు ఓడిన చోటే గెలిచి చూపించాలన్న యువనేత నారా లోకేష్ స్ఫూర్తిగా తీసుకొని దర్శిలో టిడిపి జెండా ఎగరవేస్తానన్నారు పార్టీ పరంగా ప్రభుత్వం పరంగా ప్రతి కార్యకర్తకు న్యాయం చేసేందుకు శక్తివంచన లేకుండా కష్టపడి పని చేస్తాను అన్నారు కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి అండగా నిలుస్తానని అందరూ కలిసికట్టుగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు.

### టైలరింగ్ శిక్షణ కేంద్రం ప్రారంభం

స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ నందు ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్, ఈడబ్ల్యూఎస్ వారి సహకారంతో ఉచిత టైలరింగ్ శిక్షణ కార్యక్రమాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నాగులపాటి కోటేశ్వరరావు, ఎమ్మార్వో రమాదేవి ఎంపీడీవో శ్రీదేవి, ఎస్సై త్యాగరాజు అన్ని శాఖల అధికారులు టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 7వ పౌష్టికాహార పక్షోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ అధికారులకు ఆదేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లాలో ఈ నెల 8వ తేదీ నుండి 22వ తేదీ వరకు 15 రోజుల పాటు నిర్వహించనున్న 7వ పౌష్టికాహార పక్షోత్సవాలు (పోషణ్ పఖ్వాడా) విజయవంతంగా నిర్వహించేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాల్లో జరిగిన 7వ పౌష్టికాహార పక్షోత్సవాలు ప్రారంభ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా పాల్గొని మాట్లాడుతూ ఈ నెల 8వ తేదీ నుండి 22వ తేదీ వరకు 15 రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా 7వ పౌష్టికాహార పక్షోత్సవాలు రోజుకు ఒక కార్యక్రమంతో స్త్రీశిశు సంక్షేమశాఖ ఆద్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం మొదటి 1000 రోజుల (గర్భస్త దశ నుండి 2 సంవత్సరాల వరకు సంరక్షణపై శ్రద్ధ వహించుట, లబ్ధిదారులు స్వయంగా తమంతట తామే పోషన్ ట్రాకర్‌లో నమోదు చేసుకునే విధానం పట్ల ప్రచారం చేయుట, కమ్యూనిటీ ఆధారిత నిర్వహణ కార్యక్రమం అమలు చేయడం ద్వారా పిల్లలలో పోషకాహార లోపం నివారించడం, పిల్లల్లో ఊబకాయాన్ని తగ్గించడానికి ఆరోగ్యకరమైన జీవనశైలి అలవాటు చేసుకునేలా చేయడమని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఐసిడిఎస్ పిడి హేన సుజన మాట్లాడుతూ 7వ పౌష్టికాహార పక్షోత్సవాలు ముఖ్య ఉద్దేశ్యంను వివరించారు. తొలుత 7వ పౌష్టికాహార పక్షోత్సవాలు భాగంగా రోజు వారీగా నిర్వహించు కార్యక్రమం వివరాలను ఐసిడిఎస్ సిడిపిఓ మాధవి వివరించారు. ఈ సందర్భంగా 7వ పౌష్టికాహార పక్షోత్సవాలుకు సంబంధించి ప్రచురించిన గోడ స్టిక్కర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. వెంకటేశ్వర రావు, మెప్మా పిడి శ్రీహరి, ఐసిడిఎస్ సిడిపిఓలు, సూపర్వైజర్లు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సీతారాముల రథోత్సవం



కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: మండలంలోని గొట్లగట్టు, చినమనగుండం గ్రామాల్లో శ్రీరామనవమి వేడుకల్లో భాగంగా సీతారాములవారి రథోత్సవం మంగళవారం వైభవం నిర్వహించారు. సీతారాముల ఉత్సవ విగ్రహాలను అర్చకులు ప్రత్యేకంగా అలంకరించి మంత్రోచ్చరణతో పూజలు నిర్వహించారు. రథచక్రాల కింద గుమ్మడికాయలు ఉంచి, కొబ్బరికాయలు కొట్టి పూజలు చేశారు. ఆ గ్రామాల్లో ప్రధాన విధుల గుండా రథోత్సవం నిర్వహించారు. జై శ్రీరామ్ అంటూ రధాలను లాగేందుకు పోటీపడ్డారు. తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు.

## క్విస్ ఫ్యాకల్టీ దాయినేని ప్రవీణకు డాక్టరేట్

### అభినందించిన కళాశాల యాజమాన్యం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు పరిధిలోని క్విస్ కళాశాల సీఎస్ఈ డిపార్ట్ మెంట్ కి చెందిన దాయనేని ప్రవీణ డాక్టరేట్ అందుకున్నారు. చెన్నైలోని భారత్ విశ్వవిద్యాలయం నుంచి ఆమె డాక్టరేట్ పొందారు. డేటా సైన్స్ ఎనాలసిస్ యూజింగ్ డీప్ లెర్నింగ్ టెక్నిక్స్ ఇన్ మైనింగ్ బయలాజికల్ డేటా అంశంలో ఆమె పరిశోధన చేశారు. భారత్ యూనివర్సిటీ సీఎస్ ఈ డిపార్ట్ మెంట్ కి చెందిన ప్రొఫెసర్ డాక్టర్ శివరామన్ గైడెన్స్‌లో రిసెర్చ్ చేసిన ప్రవీణ పీహెచ్‌డీ పట్టా పొందారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రవీణను విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ గాయత్రి అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి. హనుమంతరావు, ఐక్యూఏసీ హెడ్ డాక్టర్ ప్రశాంత్, సీఎస్ఈ డిపార్ట్ మెంట్ హెచ్ వోడీ డాక్టర్ బుజ్జిబాబు పాల్గొన్నారు. పీహెచ్‌డీ చేసేందుకు సహకరించిన కాలేజి యాజమాన్యానికి ప్రవీణ ధన్యవాదాలు తెలియజేశారు.

## ఛార్లెట్‌లో ఘనంగా టిడిపి ఎమ్మెల్యేల మీట్ అంట్ గ్రీట్

పొదిలి, మేజర్‌న్యూస్ : ఛార్లెట్ లో ఎన్నారై టీడిపి నాయకులు తెలుగు దేశం పార్టీ ఎమ్మెల్యేలు మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి, ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్‌తో ఏర్పాటు చేసిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమం విజయవంతమైంది. ఈ కార్యక్రమంలోనే పార్టీ 43వ ఆవిర్భావదినోత్సవ వేడుకలను కూడా నిర్వహించారు. వర్కింగ్ డే అయినప్పటికీ దాదాపు రెండు వందల మంది ఛార్లెట్ ఎన్నారైలు పాల్గొన్నారు. చార్లెట్‌లోని వెడ్డింగ్టన్ రోడ్డులో ఉన్న బావార్చి ఇండియన్ గ్రిల్ రెస్టారెంట్‌లో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు కందుల నారాయణ రెడ్డి, కూన రవికుమార్‌లు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని అప్పటి కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఎన్టీరామారావు స్థాపించారని, సినిమా నటుడి పార్టీ అన్నవారే చివరకు ఈ పార్టీలో




చేరి అధికారాన్ని అందుకున్నారని చెప్పారు. ఈరోజు అమెరికాలో ఇన్ని లక్షలమంది తెలుగు వాళ్ళు ఐటీ రంగంలో ముందున్నారంటే అందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడే కారణమని చెప్పారు. ఆయన విజనరీ ఏ రాజకీయవేత్తకి లేదని ఆయన తన ప్రసంగంలో ప్రశంసించారు. ఆంధ్రప్రదేశ్‌లో మళ్ళీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రాన్ని మళ్లీ ప్రగతిపథంలో నడిపించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని, ఆయనకు ఎన్నారైలు మద్దతు ఇవ్వాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఎన్నికల సమయంలో పార్టీని గెలిపించేందుకు ముందుకు వచ్చినట్లే రాష్ట్రాన్ని మళ్లీ ప్రగతిబాటలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రగతికోసం పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని కోరారు. చంద్రబాబు చేస్తున్న పనులకు, పథకాలను మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని ఛార్లెట్ ఎన్నారై టీడీపీ స్థానిక నాయకులు నాగ పంచుమర్తి, ఠాగూర్ మల్లినేని, రమేష్ ముకుళ్ళ, సతీష్ నాగభైరవ, రాజేష్ వెలమల మరియు ఇతర ఎన్నారై టీడీపీ కార్యవర్గ సభ్యులు సమన్వయపరచారు. ఈ కార్యక్రమంలో ఎన్నారై టీడిపితోపాటు, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.